RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 77 | ఆదివారం, ఏప్రిల్ 21, 2024 | పేజీలు : 4


### భట్టి నాపై పగబట్టిండు: వీహెచ్

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడని అన్నందుకు మల్లు భట్టి విక్రమార్క తనపై పగబట్టిండని కాంగ్రెస్ సీనియర్ నేత వీ. హన్మంతరావు ఆరోపించారు. మల్లు రవికి తాను టికెట్ ఇప్పిస్తే భట్టి విక్రమార్క తన కాళ్లు మొక్కిండని గుర్తుచేశారు. భట్టి విక్రమార్కను తానే రాజకీయాల్లోకి తీసుకొచ్చానని తెలిపారు. కానీ ఇప్పుడు భట్టి విక్రమార్కకు ఆ కృతజ్ఞత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం టికెట్ తనకు రాకుండా కుట్ర చేస్తున్నారు కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ఆరోపించారు. అటు తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆయన నివాసంలో హన్మంతరావు మౌన దీక్షకు దిగారు.

### రాజ్యాంగం రద్దు యత్నాలను...

# అడ్డుకుంటాం

### - రాహుల్ గాంధీ



భగల్పూర్: రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు అధికార బిజెపి ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే ఈ ప్రయత్నాలను ప్రతిపక్ష ఇండియా కూటమి అడ్డుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. బీహార్‌లోని భగల్పూర్‌లో తన మొట్టమొదటి ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికలలో 370కి పైగా స్థానాలను గెలుచుకుంటామన్న బిజెపి ప్రకటనలను ఆయన తోసిపుచ్చారు. బిజెపికి 150కి మించి సీట్లు దక్కవని ఆయన జోస్యం చెప్పారు. రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి బిజెపిఆర్-ఎస్ఎస్ కూటమి ప్రయత్నిస్తుంటే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఇండియా కూటమి పోరాడుతోందని ఆయన చెప్పారు. దేశంలోని పేదలు, దళితులు, గిరిజనులకు ఏవైనా ప్రయోజనాలు దక్కాయంటే అవి రాజ్యాంగం వల్లనేనని, రాజ్యాంగం రద్దయిన పక్షంలో అన్ని ప్రయోజనాలు అంతం అయిపోతాయని రాహుల్ చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సంపన్నులకు అనుకూలమైన ప్రభుత్వంగా ఆయన అభివర్ణించారు. దాదాపు దేశంలోని 70 శాతం జనాభా వద్ద ఉన్న సంపద కేవలం 22 మంది వ్యక్తుల చేతుల్లో ఉందని, ఈ పరిస్థితిని తాము మారుస్తామని ఆయన చెప్పారు. అగ్నివీర్ పథకం రద్దు, అప్రెంటిస్ షిప్ హక్కు కల్పించడం వంటి కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాలను గురించి ఆయన ప్రజలకు వివరించారు.

### అరవింద్ కేజ్రీవాల్ ను జైలులో స్లోగా...

# చంపేసే కుట్ర?



న్యూఢిల్లీ: తీహార్ జైలులో మెల్లమెల్లగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను చంపేసే కుట్ర జరుగుతోందని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సౌరభ్ భరద్వాజ్ శనివారం అన్నారు. జైలులో ఇన్సూలిన్, డాక్టర్ కన్సల్టేషన్ కోరుతూ ఆప్ విన్నవించుకోగా ఢిల్లీ కోర్టు దాని పై తన ఉత్తర్వును రిజర్వులో పెట్టేశాక ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టైప్-2 డయబెటీస్ తో బాధపడుతున్న అరవింద్ కేజ్రీవాల్ కు జైలు అధికారులు ఇన్సూలిన్ నిరాకరిస్తున్నారని ఆప్ నాయకుడు ఆరోపించారు. "కేజ్రీవాల్ ను మెల్లమెల్లగా చంపేసే కుట్ర జరుగుతోందన్నది నేను పూర్తి బాధ్యతాయుతంగానే చెబుతున్నాను" అని భరద్వాజ్ తెలిపారు. అందుకు బలంగా ఆయన పడిపోతున్న కేజ్రీవాల్ బ్లడ్ షుగర్ రీడింగ్స్ ను పేర్కొన్నారు. తీహార్ జైలు పాలకాధికారులు, బిజెపి, కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తదితరులు కేజ్రీవాల్ కు ఇన్సూలిన్ నిరాకరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇదిలావుండగా బెయిల్ దొరికించుకోవడం కోసం అరవింద్ కేజ్రీవాల్ మామిడి పండ్లు, ఆలూ-పూరీ, టీలో చక్కెర తీసుకుంటూ తన షుగర్ లెవల్స్ పెంచుకుంటున్నారని గత వారం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడి) పేర్కొంది. కాగా బెయిల్ కోసం ఢిల్లీ సిఎం పక్షవాతం కొనితెచ్చుకునే రిస్క్ కు పాల్పడబోరని అరవింద్ కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ శుక్రవారం విచారణ సమయంలో వాదించారు.

### దూరదర్శన్ లోగో రంగు మార్పుపై...

# వివాదం

న్యూఢిల్లీ: ప్రభుత్వ ప్రసార సంస్థ 'దూరదర్శన్ ' రంగు మారడంపై వివాదం రేగుతోంది. గతంలో ఈ లోగో ఎరుపు రంగులో ఉండగా, ఇటీవల దాన్ని కాషాయ (ఆరెంజ్) రంగులోకి మార్చినట్టు సంస్థ అధికారికంగా వెల్లడించింది. "మా విలువలు అలాగే ఉన్నాయి. కానీ ఇకనుంచి మేం కొత్త అవతార్‌లో అందుబాటులో ఉంటాం. కొత్త ప్రయాణానికి సిద్ధం కండి" అని ఆ సంస్థ సోషల్ మీడియాలో రాసుకొచ్చింది. ఈ రంగు మార్పుపై ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నాయి. "స్వయం ప్రతిపత్తి ఉన్న ప్రభుత్వ సంస్థలపై నియంత్రణ సాధించేందుకు బీజేపీ చేస్తున్న కుట్ర




ఇది . జాతీయ ప్రసార సంస్థ విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నమే " అని కాంగ్రెస్ నేతలు దుయ్యబట్టారు. అటు దూరదర్శన్ మాతృక సంస్థ ప్రసార భారతి మాజీ సీఈవో జవహర్ సిర్కార్ ఈ మార్పును తప్పు పట్టారు. ఈ మార్పుతో ఇది ఇక ప్రసార భారతి కాదు, ప్రచార భారతి అనే భావన కలుగుతోందని విమర్శించారు. ప్రసార భారతి ప్రస్తుత సీఈవో గౌరవ్ ద్వివేది ఈ మార్పును సమర్థించారు. దృశ్య సౌందర్యాన్ని మరింత పెంచేందుకే రంగును మార్చామని, దీనిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. 1959 సెప్టెంబర్ 15న తొలిసారి దూరదర్శన్ సేవలు అందుబాటు లోకి వచ్చాయి. ఆ తర్వాత దీన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ కిందకు తీసుకు రాగా, జాతీయ బ్రాడ్ కాస్టర్‌గా మారింది.

# ఓటువేసే అవకాశాన్ని కోల్పోవద్దు...

### సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ పిలుపు



న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవద్దని.. ఇది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో కీలకమైన కర్తవ్యమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ 'మై ఓట్ మై వాయిస్' మిషన్‌కు ఆయన వీడియో సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత పౌరులమని.. రాజ్యాంగం పౌరులైన మనకు అనేక హక్కులు కల్పించిందన్నారు. అయితే, ప్రతి ఒక్కరూ తనకు అప్పగించిన కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన విధుల్లో ఒకటి ఓటు వేయడమన్నారు. గొప్ప మాతృభూమి పౌరులుగా బాధ్యతాయుతంగా ఓటు వేసే అవకాశాన్ని వదులుకోవద్దని అందరినీ అభ్యర్థిస్తున్నానన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఐదు నిమిషాలు కేటాయించవచ్చని.. గర్వంగా ఓటు వేయాలని సీజేఐ పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో పౌరులకు పాత్ర ఉందని, అందుకే రాజ్యాంగంలో 'భారత ప్రభుత్వం ప్రజలచే.. ప్రజల కొరకు' అని రాసుందన్నారు. ఈ సందర్భంగా సీజేఐ ఆయన తొలిసారిగా ఓటరుగా ఓటు వేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు.

# సిఎంకి కౌంటర్ ఇచ్చిన డికె అరుణ



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిజెపి మహిళ నేత బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి అని మర్చిపోయి సోయిలేకుండా మాట్లాడుతున్నారని అరుణ ఫైర్ అయ్యారు. నన్ను పండబెట్టి తొక్కి పార్లమెంట్ సీట్ గెలిపిస్తావా.. రా ఎడికొచ్చి తొక్కుతావో నేను చూస్తా అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ మాట్లాడిన ఈ మాటలకు ప్రతి మహిళ బుద్ధి చెప్పాలని డీకే అరుణ పిలుపునిచ్చారు.

# గ్యారంటీల పేరుతో గారడీ చేస్తోంది కాంగ్రెస్: కిషన్ రెడ్డి



హైదరాబాద్: తమ పార్టీ ఎంఎల్ఏలు పార్టీ మారటం చూసి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్రస్ట్రేషన్ లో పడిపోయారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి విమర్శించారు. కుమార్తె కవిత లిక్కర్ కేసు, ఫోన్ల ట్యాపింగ్ కేసుల్లో బిఆర్ఎస్ పార్టీ కూరుకుపోయిందని విమర్శించారు. పైగా గెలిచిన ఎంఎల్ఏలను కూడా కాపాడుకోలేకపోతోందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల పేరుతో గారడీ చేస్తూ ఓట్లు దండుకొంటోందని అన్నారు. ఓట్ల కోసం రేవంత్ రెడ్డి మళ్లీ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి కొన్నింటినే అమలు చేశారని అన్నారు(పింఛను పెంపు, ఇందిరమ్మ ఇళ్లు ఇంకా అమలు కావలసి ఉంది). ఇప్పుడేమో ఆగస్టు 15 కల్లా రైతు రుణ మాఫీ చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల కోడ్ అయిపోగానే రుణమాఫీ అమలు చేయకుండా ఆగస్టు 15 వరకు ఆగాల్సిన పనేమిటన్నారు. ఎన్నిక ప్రచారంలో తమ బిజెపి పార్టీ ముందని గర్వంగా చెప్పుకున్నారు కిషన్ రెడ్డి.

### పదేళ్లపాటు...

# ఇందిరమ్మ రాజ్యం

### : సిఎం రేవంత్



మెదక్: కాంగ్రెస్ పై చెయి వేస్తే మాడి మసైపోతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తాను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదని తెలుకో అని..ఇక్కడ కాపాలా ఉన్నది రేవంత్ రెడ్డి అని అన్నారు. లోక్ సభ ఎన్నికలు జరగనున్న క్రమంలో శనివారం మెదక్ లో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడబిడ్డల కల్లల్లో ఆనందం చూడలేక.. కెసిఆర్ కండ్లలో నిప్పులు పోసుకుంటున్నాడని మండిపడ్డారు. కెసిఆర్ అల్లుడు హరీష్ రావు మెదక్ కు చేసిందేమీ లేదని.. సిగ్గులేకుండా అబద్దాలు మాట్లాడుతూ ఓట్లడుగుతున్నారని విమర్శించారు. ఉద్యోగాలిస్తామని మోసం చేసిన మోడీని బండకేసి కొట్టాలన్నారు. మూడు రంగుల జెండాతోనే దేశంలో అభివృద్ధి జరుగుతుందని సిఎం చెప్పారు. పదేళ్లగా మోడీ, కెసిఆర్ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదు..ఈ ప్రాంతానికి మోడీ ఒక్క పరిశ్రమనైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఢిల్లీలో రైతులను చంపిన బిజెపిని ఎన్నికల్లో బొంద పెట్టాలన్నారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేడీ ఇద్దరు తోడుదొంగలని ఫైరయ్యారు. రాష్ట్రంలో వచ్చే పదేళ్లపాటు ఇందిరమ్మ రాజ్యం.. ప్రజాపాలన ఉంటుందన్నారు. ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని హామీ ఇచ్చారు. ఏకకాలంలో రూ. 2లక్షల మాఫీ చేయడంతోపాటు వచ్చే సీజన్ నుంచి వరిపంటకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పారు. మీ ఉత్సాహం చూస్తుంటే.. నీలం మధు ఈజీగా గెలుస్తాడని అనిపిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు..

# రాహుల్ గాంధీకి వయనాడ్ సీటు కూడా దక్కదు: మోడీ




నాందేడ్: ప్రధాని నరేంద్ర మోడీ శనివారం కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. "కాంగ్రెస్ సాహెబ్జాదే వయనాడ్ సీటును కూడా కోల్పోతారు. ఆ తర్వాత ఆయన తనకు సురక్షితమైన సీటెక్కడ అని వెతుక్కుంటారు" అన్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ లో ఓ ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. ఆయన నాందేడ్, హింగోలి సీట్ల అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తూ ఈ విషయం చెప్పారు. లోక్ సభ ఎన్నికలు ఎన్ డిఏ పక్షంలో ఏకపక్షంగా ఉండనున్నాయని అన్నారు. ఇండియా బ్లాక్ లో ఉన్న నాయకులు (సోనియా గాంధీని ఉద్దేశించి) లోక్ సభ నుంచి రాజ్యసభకు జంపయ్యారని, వారికి పోటీ చేసే దమ్ము లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పాలనలో చేసిన తప్పులను సరిచేయడంలోనే తన పదేళ్ల పాలన గడిచిందని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని మోడీ తెలిపారు. వ్యవసాయ సంక్షోభం అన్నది ఇప్పుడే ఏర్పడలేదని, అది కాంగ్రెస్ తప్పుడు విధానాల వల్లే ఏర్పడిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇండియా బ్లాక్ ను కూడా విమర్శించారు.

## సంపాదకీయం

# కార్పొరేట్, సైనిక భారత్‌లు కలిసి ఆదివాసీలపై యుద్ధం...!

నాలుగు దశాబ్దాలుగా ఎంతో హింసను అనుభవించిన దండకారణ్యంలో గత మూడు నెలలుగా తీవ్ర యుద్ధమే నడుస్తున్నది. ఇది దండయాత్రను, దురాక్రమణ యుద్ధాన్ని, అంతర్యుద్ధాన్ని తలపిస్తున్నది. ఏప్రిల్ 16న మాడ్ ప్రాంతంలో జరిగిన దాడిలో 29 మంది చనిపోయారు. వీరిలో విప్లవకారులు ఎందరో, సాధారణ ఆదివాసులు ఎందరో ఇప్పటికీ తెలియదు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ అనే సరికొత్త యుద్ధంలో భాగంగా ఈ మారణకాండ జరిగింది. ఢిల్లీలోని ప్రభుత్వం అబూజ్‌మాడ్‌ను చేజిక్కించుకోడానికి తన సర్వసైన్యాలను దండకారణ్యానికి తరలించింది. మొన్నటి దాకా ఎవ్వరికీ తెలియని మారుమూల అటవీ స్థావరం కోసం జరుగుతున్నట్లు కనిపించే ఈ పోరాటం ఎవరికైనా జానపద గాథలా అనిపించవచ్చు. వాస్తవానికి ద్రవ్యపెట్టుబడి యుగంలో, ఆధునిక రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో జరుగుతున్న సంఘర్షణ ఇది. అక్కడున్న సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడానికి జరుగుతున్న యుద్ధం ఇది. సారాంశంలో ఈ పోరాటం దేశ రాజకీయార్థికాల కేంద్రస్థానానికి సంబంధించినది. దేశమంతా పెద్ద ఎత్తున సాగుతున్న కార్పొరేటీకరణకు దండకారణ్యంలో తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యాక పాలకులు ఆ ప్రాంతాన్ని అతిపెద్ద మిలటరీ జోన్‌గా మార్చేశారు. ఇది ఇప్పటికిప్పుడు మొదల్కైంది కాదు. కనీసం ముప్పై ఏళ్ల చరిత్ర ఉన్నది. కార్పొరేటీకరణకు ఆటంకంగా ఉన్న ఆదివాసీ ఉద్యమాన్ని ప్రభుత్వం మారుమూల సమస్యగా భావించడం లేదు. అదే కేంద్ర సమస్య అనుకుంటోంది. అబూజ్‌మాడ్ ఘటన తర్వాత కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అమితానందంగా స్పందించాడు. మావోయిస్టు ఉద్యమం అభివృద్ధికి అతిపెద్ద శత్రువనీ, దాన్నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని అన్నాడు. దేశంలో కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రజా ఉద్యమాల్లో మావోయిస్టు ఉద్యమాన్ని అతి పెద్ద ప్రమాదంగా భావించడంలో స్పష్టమైన రాజకీయార్థిక వైఖరి ఉంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ నినాదం ఒకటే. 'మావోయిస్టు ఉద్యమం నుంచి దేశాన్ని విముక్తి చేస్తాం.. కార్పొరేట్లకు అప్పగిస్తాం'. దీని కోసం తెచ్చిన ఆపరేషన్ కగార్ 2017లో మొదల్కైన ఆపరేషన్ సమాధాన్-ప్రహార్‌లో భాగమే అయినా గుణాత్మకంగా భిన్నమైనది. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు ముఖ్యమైన ప్రకటనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వెలువడ్డాయి. ఒకటి: మావోయిస్టు ఉద్యమాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ప్రకటనబీ రెండు: మావోయిస్టులతో చర్చలకు సిద్ధమని రాష్ట్ర హెూం మంత్రి విజయ్‌శర్మ ప్రకటన. మొదటిది నిర్మూలన కాబట్టి సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ తదితర బలగాల్లోని వేలాది మందిని అదనంగా దండకారణ్యంలోకి తరలించారు. రెండోది చర్చలు కాబట్టి అటవీ ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి, గనుల తవ్వకానికి ఆటంకం కల్పించకూడదనే కండీషన్ పెట్టారు. సజావుగా గనులు తవ్వకోడానికి కార్పొరేట్లకు అనుకూల వాతావరణం ఉండాలని, అప్పుడే చర్చలు జరుగుతాయని చెప్పారు. దీనికి మావోయిస్టులు సిద్ధమైనా కాకపోయినా అలాంటి అనుకూల వాతావరణాన్ని నెలకొల్పాల్సిన తక్షణ బాధ్యత తనకు ఉన్నదని ప్రభుత్వం భావించింది. ఈ స్వల్ప కాలంలోనే ఒక్క మాడ్ ప్రాంతంలోనే ఆరు బేస్ కేంపులు ఏర్పాటు చేసింది. సైనిక ఉద్రిక్తత ఉన్న చోట ఇరు పక్షాల మధ్య చర్చలకు ఎవరు ప్రతిపాదించినా అది రాజకీయాల ప్రాధాన్యతను పెంచాలి. కానీ ఛత్తీస్‌గఢ్ ఢిల్లీ డబల్ ఇంజన్ ప్రభుత్వం చర్చలకు వింత ప్రతిపాదన పెట్టింది. కార్పొరేట్ల తరపున ప్రభుత్వం ముందుకు వచ్చి, వాళ్ల పనులకు ఏ ఇబ్బందీ కలగకుండా చేయడమే లక్ష్యంగా చర్చలను ప్రతిపాదించింది. రాజకీయార్థిక పరిభాషలో ఇది కార్పొరేటీకరణ. దాన్ని సాధించేందుకు ఒక పక్క చర్చల ప్రతిపాదన, ఇంకో పక్క సైనికీకరణ అనే విధానాన్ని తీసుకొచ్చింది. గత ఏడాది డిసెంబర్ మొదటి వారం నుంచి బీజేపీ ప్రభుత్వం వేగంగా ఈ సన్నాహాన్నాంతా చేసింది. జనవరి ఒకటో తేదీ మంగ్లీ అనే పసిపాప హత్యతో కగార్ మొదలయ్యాక విరామం లేకుండా ఏదో ఒక ఘటన జరుగుతూనే ఉంది. దాడులు, హత్యలు నిత్యకృత్యమయ్యాయి. ఏప్రిల్ 2న బీజాపూర్ జిల్లా కోర్చోలి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మంది మావోయిస్టులు చనిపోయారని వార్త వచ్చింది. వాళ్లంతా మావోయిస్టుల్కైనా కాకపోయినా ఆదివాసులే. అప్పటి నుంచి 75 మందిని ఎన్‌కౌంటర్ పేరిట ఆదివాసులను, విప్లవకారులను కాల్చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో జరిగిన వైమానిక దాడులకు కొనసాగింపుగా ఐదోసారి జనవరి 13న ఏరియల్ బాంబింగ్ కూడా చేశారు. నిజానికి 2022 అక్టోబర్ 27, 28 తేదీల్లో హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో ఒక చింతనా శిబిరం జరిగింది. దీనికి వివిధ రాష్ట్రాల హెూం మంత్రులు, హెూం సెక్రటరీలు, పోలీసు, సైనిక అధికారులు హాజరయ్యారు. వీళ్లంతా 'నూతన భారతదేశం' అనే ఒక స్వప్నం గురించి చర్చించారు. అది 2047 నాటికి సాకారం కావాలని అన్నారు. సుమారుగా ఆ కాలంలోనే ఆర్‌ఎస్‌ఎస్ అధికార పత్రికలు దీన్నే హిందు రాష్ట్ర సాకారం చేసే లక్ష్యంగా ప్రకటించుకున్నాయి.

# ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

### -1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 24 గంటల పాటు ఫిర్యాదులకు అవకాశం
### - గ్రామ స్థాయిలో సి - విజిల్ యాప్ పై అవగాహన కలిగివుండాలి
### - ఎలాంటి ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చు
### - ఫ్రీ అండ్ ఫేర్ ఓటింగ్ లక్ష్యం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి:** లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరు కార్యాలయపు సమావేశపు హాలులో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడిందనీ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందిని, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4 న ఓట్లు లెక్కింపు పక్రియ జరుగుతుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల ప్రవర్తనా ఉల్లంఘన జరిగితే నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చునలని తెలిపారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు జారీ చేస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు, ప్రచారం నిర్బహించడానికి అనుమతి లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణకు నియమించిన టీములు నిరంతర పర్యవేక్షణ చేస్తాయని తెలిపారు. చెక్ పోస్ట్ లు వద్ద పటిష్ట నిఘా ఉండాలని, వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు 50 వేల కంటే నగదు తీసుకెళ్తే తగిన ఆధారాలు చూపాలని, ఆధారాలు చూపకుంటే నగదు సీజ్ చేస్తామని, తదుపరి ఆధారాలు చూపిన పిదప విడుదల చేస్తామన్నారు. ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉన్నందున ఫిర్యాదు చేసేందుకుగ్రామ స్థాయిలో సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామ పంచాయతీలో సి - విజిల్ సంబంధించిన పోస్టర్లను ఏర్పాటుతో పాటు ఎంపిడివో అధికారులు ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సి-విజల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాలలో టీము విచారణ నిర్వహిస్తుందని, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినట్లు నిరూపణ జరిగితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరు పరిశీలన చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరు లేని పక్షంలో ఆన్లైన్ ద్వారా కానీ దరఖాస్తు రూపంలో కానీ చేసుకోవాలని, నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. 3500 అప్లికేషన్స్ ఫామ్స్ 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు రావడం జరిగిందని ఎవరైనా ఉద్యోగులు తమ స్వంత జిల్లాకి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే వారికి ఒక రోజు ప్రత్యేక సెలవు మంజూరు చేయడం జరుగుతుందని 13వ తేదీన పోలింగ్ ఉన్నందున మే 3వ తేదీ నుండి వారం రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఫామ్ 12 డి ద్వారా 85 సంవత్సరాల దాటిన వయో వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు ఓటు ఫర్ హోం ద్వారా అవకాశం కల్పించడం జరుగుతుందని ఫామ్ 12డి స్థానిక బిఎల్ఓ ల ద్వారా బిఎల్ఓ సూపర్వైజర్ల ద్వారా పొందవచ్చని తెలిపారు. జిల్లాలోని 317 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ ద్వారా అనుమతి పొంది ఒకే చోట ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో 14 పోలింగ్ కేంద్రాలను మరోచోటికి తరలించడం జరిగింది అని 3 పోలింగ్ స్టేషన్లకు పేర్లు మార్చడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో రెండవ విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మూడు ఎఫ్.ఎస్.టీ టీం లను ఏర్పాటుచేసి మద్యం, నగదు, ఇతరత్రా వస్తువులు, రాజకీయ పార్టీల సమావేశాలు పై నిఘా ఉంచడం జరిగిందని ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తూ సీజ్ చేసిన డబ్బును ఇతరత్రా వస్తువులను గ్రీవెన్స్ కమిటీ టీము ద్వారా ఆధారాలను పరిశీలించి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రతి బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సమస్యలను తెలుసుకోవడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న 2 వేల మందికి ఎన్నికల గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని, గత పార్లమెంట్ ఎన్నికల్లో 65 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని ఈ సారి ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని విధాల కృషి చేస్తున్నామని, ఓటింగ్ తక్కువ జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా స్వీప్ కార్యక్రమాలు, డిపిఆర్వో టీము ద్వారా కళాజాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా, నిక్కచ్చిగా వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఓటింగ్ జరగడమే మన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## చిలుకూరు ఆలయానికి పోటెత్తిన భక్తులు




**చేవెళ్ల :** తెలంగాణ పోలీస్ అకాడమీ దగ్గర భారీగా ట్రాఫిక్ జాం అయింది. కిలోమీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఉదయం 5 గంటల నుండి చిలుకూరు బాలాజీ దేవాలయానికి బారులు తీరారు భక్తులు. సంతానం లేనివారి కోసం ప్రత్యేక తీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు పూజారీ. దీంతో హైదరాబాద్ తో పాటు చుట్టు పక్కల నుండి కార్లలో ఆలయానికి భారీగా చేరుకుంటున్నారు భక్తులు. కాళీమందిర్ అప్పా జంక్షన్ నుంచి బాలాజీ టెంపుల్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఇప్పటికే 70 వేల పై చిలుకు మందికి పైగా భక్తులు చిలుకూరు టెంపుల్ కు చేరుకున్నారు. ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తున్నారు పోలీసులు. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో విద్యార్థులు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**జగిత్యాల :** నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం రోజున కోరుట్ల, కథలాపూర్ మండలాల్లోని మోహనరావుపేట , వెంకటాపూర్, ఏకిన్ పూర్ , సిరికొండ, దులూరు, బొమ్మెన గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అడనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# నేడు జాతీయ పౌర సేవల దినోత్సవం




జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని ఏప్రిల్ 21న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. భారతదేశంలోని ప్రజలందరికి ఇల్లు, ఆహారం, ఆరోగ్యం, విద్య అందించే ముఖ్య లక్ష్యంతో ఈ దినోత్సవం జరుపబడుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రజలు వారివారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో జాతీయ పౌర సేవల సంస్థ 2016, ఏప్రిల్ 21 ఈ పౌర సేవల దినోత్సవాన్ని ప్రారంభించింది. చరిత్రలోకి వెళితే బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియన్ సివిల్ సర్వీస్ భారతస్వతంత్ర అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ గా మారింది. ఏప్రిల్ 21, 1947న స్వదేశీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ వ్లభాయ్ పటేల్ అఖిల భారత సేవలను ప్రారంభించారు. ఢిల్లీలోని మెట్ కాల్ఫ్ హౌస్లో ఉన్న ఆల్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ట్రైనింగ్ స్కూల్లో పటేల్ ప్రసంగించారు. తన ప్రసంగంలో పౌర సేవకులను స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా అని పేర్కొన్నారు. జాతీయ పౌర సేవల దినోత్సవం రోజున భారత ప్రధాన మంత్రి ప్రజా పరిపాలన రంగంలో అసాధారణ సేవలు అందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అవార్డులను ప్రదానం చేస్తారు. జాతీయ పౌర సేవల దినోత్సవం రోజున పబ్లిక్ అడ్మనిస్ట్రేషన్లో అత్యుత్తమ సేవలను అందించిన వారికి "ప్రధాన మంత్రి "అవార్డును ఇస్తారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రధానమంత్రి పేరిట అవార్డులను ఇవ్వడం జరుగుతుంది. 2006లో ప్రారంభించబడిన అవార్డుల ప్రకారం, వ్యక్తిగతంగా లేదా సమూహంగా లేదా సంస్థగా ఉన్న ప్రతినిధులందరు ఈ పథకానికి అర్హులు. వ్యక్తిగత బహుమతి లక్ష, సంస్థ బహుమతి ఐదు లక్షలు ఉంటుంది. పౌర సేవల విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలోనన్న అంశంపై పౌర సేవల ఉద్యోగులకు శిక్షణా కార్యాక్రమాలు నిర్వహించబడుతాయి. పౌర సేవల గురించి, పౌరుల హక్కుల గురించి గ్రామస్థాయిలో గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిపిస్తారు.

# భారత్ వీటో పవర్

## - ఎలన్ మస్క్ కొత్త డిమాండ్



**న్యూఢిల్లీ:** "ఐక్యరాజ్యసమితిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం.." ఈ డిమాండ్ ఈనాటిది కాదు. ఈ కోరిక ఈరోజు పుట్టింది కాదు. నెహ్రూ పరిపాలన కాలం నుంచి మొదలుపెడితే నరేంద్ర మోడీ ఏలుబడి వరకు ప్రతిసారి చర్చకు వస్తూనే ఉంది. ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదన జరగడం.. కొన్నిసార్లు దానికి చైనా అడ్డు చెప్పడం.. మరి కొన్నిసార్లు అమెరికా మోకాలడ్డడం.. ఇంకొన్నిసార్లు బ్రిటన్ కుంటి సాకులు చెప్పడం.. కొన్ని సందర్భాల్లో ఫ్రాన్స్ అడ్డు పుల్ల వేయడం.. ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. అయితే త్వరలో మన దేశంలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారతదేశానికి ఐక్యరాజ్యసమితిలో వీటో అధికారం తెరపైకి వచ్చింది. అయితే దీనిని ప్రసిద్ధ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ వెలుగులోకి విశేషం. త్వరలో మనదేశంలో టెస్లా ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది, ఎలన్ మస్క్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ కాబోతున్నారనే వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో.. మస్క్ చేసిన వీటో వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఐక్యరాజ్యసమితిలో భారతదేశానికి శాశ్వత వీటో అధికారం ఉండాలని ఎలన్ మస్క్ ప్రతిపాదించిన నేపథ్యంలో.. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అడ్మినిస్ట్రేషన్ అధికారి స్పందించారు. " ఐక్యరాజ్యసమితిలో, దాని అనుబంధ సంస్థల్లో చేపట్టే సంస్కరణలకు అమెరికా అనుకూలం. గతంలో ఇదే విషయంపై సర్వ ప్రతినిధి సభలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడారు. విదేశాంగ శాఖ మంత్రి కూడా ఆయనకు మద్దతు ఇచ్చారు. భద్రతామండలి సహా ఐక్యరాజ్యసమితి సంస్థల్లో సంస్కరణలకు మేము ఎప్పుడూ అనుకూలమే. ఐక్యరాజ్య సమితిలో ప్రాతినిధ్యం 21వ శతాబ్దపు ప్రపంచాన్ని ప్రస్ఫుటించేలా ఉండాలని" బైడెన్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వేదాంత్ పటేల్ ప్రకటించారు. ఐక్యరాజ్యసమితిలో భారత్ లాంటి దేశానికి శాశ్వత సభ్యత్వం లేకపోవడం సరైంది కాదని జనవరిలో జరిగిన ఓ సమావేశంలో మస్క్ వ్యాఖ్యానించాడు. ఈ ప్రపంచంలో అత్యధిక జనాభా కు ప్రాతినిధ్యం వహిస్తున్న దేశానికి ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం లేకపోవడాన్ని మస్క్ తప్పు పట్టారు. భారత్ మాత్రమే కాదు, ఆఫ్రికాలోని అన్ని దేశాలకు ఐక్యరాజ్యసమితిలో బలమైన ప్రాతినిధ్యం ఉండాలని ఆయన కోరారు. వర్తమాన దేశాల ప్రయోజనాలు కాపాడేందుకు సెక్యూరిటీ కౌన్సిల్ లో శాశ్వత సభ్యత్వం ఉండాల్సిన అవసరం ఉందని మస్క్ ఆ సందర్భంగా ప్రకటించారు. అయితే ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ ఎప్పటినుంచో డిమాండ్ చేస్తోంది. దీనికి అంతర్జాతీయ సమాజం కూడా మద్దతు ఇస్తోంది. ఐక్యరాజ్యసమితిలో మొత్తం 15 దేశాలకు సభ్యత్వం ఉంటుంది. వీటిలో చైనా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యా, అమెరికాకు శాశ్వత సభ్యత్వం పేరుతో వీటో అధికారం ఉంది. మరో 10 దేశాలు రెండేళ్ల కాల పరిమితితో తాత్కాలిక సభ్య దేశాలుగా ఎన్నికవుతుంటాయి. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం కోసం చర్యలు తీసుకుంటామని ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో భారతీయ జనతా పార్టీ హామీ ఇవ్వడం విశేషం.

గరుడ వార్త
ఆదివారం, ఏప్రిల్ 21, 2024

## మలక్ పేటలో మాధవి లత ప్రచారం



**హైదరాబాద్:** బిజెపి హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మాధవి లత మలక్ పేట నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అజనీపురా డివిజన్ లో ఇంటింటికి తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పాతబస్తీ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమన్నారు. ఒవైసి బ్రదర్స్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ఓట్లు దండుకునేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ సారి కులాలు. మతాలకు అతీతంగా తనకు మద్దతు పలుకుతున్నారని చెప్పారు. ఎన్నికల్లో పతంగి ఎగిరి పోవడం ఖాయమని అన్నారు

## భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థిపై భూకబ్జా కేసు




**రంగారెడ్డి :** భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పై ఈ నెల 13న కోర్టు ఆదేశాలతో అధిబాట్ల పోలీస్ స్టేషన్ లో భూకబ్జా కేసు నమోదు అయింది. .తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని రగన్నగూడా మారుతి నగర్ కాలనీలో సర్వే నెంబర్ 500,501లో 200 గజాల ప్లాట్ కబ్జ చేశారంటూ రాధిక అనే మహిళ ఫిర్యాదు చేసింది. అదిభట్ల పీఎస్ లో కిరణ్ పై సెక్షన్ 447, 427, 506 కింద కేసు నమోదుఅయింది. 2003 లొనే కిరణ్ కుమార్ రెడ్డికి కొన్నట్లుగా డాక్యుమెంట్ ఉందని,రాధిక వాళ్లకు 2015 లో డాక్యుమెంట్ అయినట్లుగా ఉందని సి ఐ వివరణ ఇచ్చారు. ఈ కేసు పై ఇద్దరి డాక్యువెంట్స్ తీలుకొని పూర్తి విచారణ జరుపుతున్నామని,ఇందులో డబల్ రిజిస్ట్రేషన్ జరిగాయా లేదా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని సి ఐ తెలిపారు. ఈ కేసుపై పూర్తి దర్యాప్తు చేస్తున్నట్లు అధిబాట్ల సి ఐ రాఘవేంద్ర రెడ్డి అన్నారు.గతంలో కూడా కిరణ్ కుమార్ రెడ్డి పిర్యాదు చేశారని గుర్తు చేశారు.

## పార్లమెంట్ ను స్థంభింప చేయాలి



**హైదరాబాద్:** 76 ఏళ్ల నుండి బీసీలకు జరిగే న్యాయం ఇదేనాని దీంతో తుపాకి పట్టుకొని కొట్లాడాల నిపిస్తుందని ఆర్ కృష్ణయ్య అన్నారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ సంఘాల రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1600 కులాలు ఉన్న బీసీలు ఈ రాష్ట్రంలో ఒక్కసారి బంద్ జరిపించి, పార్లమెంటును స్తంభింప చేస్తే బీహార్ లో ఎలాగైతే జాట్లు పోరాడారో మనం కూడా అలా కేంద్ర ప్రభుత్వం పై పోరాడితేనే అప్పుడు ప్రభుత్వం దిగొచ్చి రిజర్వేషన్లను ఇస్తుందని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లో బీసీలు ఎక్కువగా ఉన్నారు. కాబట్టి ఒక్కసారే ఇరు రాష్ట్రాల వారు పోరాడితే తప్ప అప్పటివరకు మనము సాధించుకోలేమని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం -బూత్ లెవెల్ కార్యకర్తల స్థాయి సమావేశంలో దానం నాగేందర్



**హైదరాబాద్:** కుల మత ప్రాంత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీని సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమాజిగూడ లోని జయ గార్డెన్ లో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. రోహిన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్, కార్పొరేటర్ సంగీత తదితర హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్వేషపూరిత రాజకీయాలతో లబ్ధి పొందాలనుకునే వారికి బుద్ధి చెప్పాలని కోరారు. అన్ని మతాలవారు వారి ఇష్టదైవాలను ప్రార్థన చేసుకుంటూ అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. దేశంలో అద్భుత సంస్థలను స్థాపించి వేలాది మందికి ఉద్యోగ ఉపాధి కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.

# తక్కువ చోరుడినే ప్రేమించాలి, తప్పేదేముంది...?




ఆలోచనాపరుడైన ఒక మిత్రుడు ఇట్లా ప్రశ్నించాడు. “ఎంత కాలం ఇట్లా జనాన్ని మభ్యపెడతారు? వాళ్ల కంటె వీళ్లు నయం అని, ఇద్దరిలో ఒకళ్లు ఎక్కువ చెడ్డవాళ్లు అని ఎంత కాలం రాస్తూ ఉంటారు? అందరూ దొంగలే అని చెప్పే సమయం వచ్చిందని అనిపించడం లేదా?” ఇంత నిర్మొహమాటంగా నిలదీస్తే నీళ్లు నమలకుండా ఉండడం కష్టమే. “ఈ నాయకులను చూడండి, ఇంతకాలం అధికారం అనుభవించి, ఇప్పుడు ఓడిపోగానే క్షణం కూడా ఆగకుండా గోడదూకేస్తున్నారు. ఎవళ్లకీ నీతి లేదు, నియమం లేదు. సిద్ధాంతం అ?సలే లేదు. క్రమశిక్షణ గురించి, సంస్కృతి గురించి గప్పాలు కొట్టే పార్టీలోకైనా, రాజ్యాంగాన్ని రక్షిస్తామని, ప్రజాస్వామ్యాన్ని ఉద్ధరిస్తామని చెప్పే మరో పార్టీలోకైనా నిస్సిగ్గుగా దూకేస్తున్నారు, ఆ పార్టీలు కూడా అంతే బరితెగింపుగా చేర్చుకుంటున్నాయి.. ఏ రాయితో కొట్టుకున్నా పళ్లూడిపోతాయని తెలియడం లేదా? ఒకడిని దించి మరొకడిని ఎక్కిస్తే ఉద్ధరింపు ఏమీ జరగదని తెలిసివచ్చింది కదా?” మిత్రుడి ఆగ్రహావేదన సుదీర్ఘంగా కొనసాగింది. చాదస్తమేమీ కాదు. ఆలోచించవలసిన విషయమే. దుష్పరిపాలనలో ప్రజలు ఎప్పుడూ తక్షణ ఉపశమనాన్ని కోరుకోవడం, అతి కొద్దికాలంలోనే ఊరట వెనక్కి తగ్గి తిరిగి ఆశాభంగాలూ కొత్త ఆవేదనలూ మొదలు కావడం ఇటీవలి చరిత్రలో చూస్తూనే ఉన్నాం. ప్రత్యామ్నాయాలు పరిమితంగా ఉండడం వల్ల పాత ప్రతినాయకులనే కొత్త కథానాయకులుగా ఎంపికచేసుకోవలసిన పరిస్థితి. ఎన్నికల ప్రజాస్వామ్యంలోని ఈ డొల్లతనం ఓటర్లకు నిజంగా తెలియదా? అందరూ అందరే అని, ఎవరూ సమూలంగా సమాజాన్ని మార్చివేయరని తెలియదా? తెలిసినా, ఎక్కువ మంచిని కాక, తక్కువ చెడును ఎంచుకోవలసిన దుస్థితిలోకి పడిపోయారా? రాజకీయాలను వ్యాఖ్యానించేవారు కానీ, మంచి చెడ్డలను చర్చించేవారు కానీ, అంతకు మించి ఏమి చెప్పగలరు? విశాల ప్రజానీకం మాత్రమే కాదు, వారి తరఫున, వారి శ్రేయస్సు కోసం ఆలోచిస్తున్నామనుకునేవారు సైతం, తక్షణ ప్రమాదాలను పరిగణనలోకి తీసుకోవలసి వస్తుంది. ఏదో ముంచుకు వస్తుంది, ఆ గండాన్ని తప్పించుకోవడానికి అనేక పరిమితులను అధిగమించి, ఒక ఆపద్ధర్మ ఆచరణకు దిగవలసి వస్తుంది. నిన్నటి దాకా ఒకరి పొడ మరొకరికి పడనివారు కూడా బలమైన మూడోశక్తిని ఎదిరించడానికి చేతులు కలుపుతారు. వెదుక్కుని రూపొందించిన ఒకే నినాదాన్ని వల్లె వేస్తారు. ఇటువంటివి అనేకమార్లు జరిగే క్రమంలో, వివిధ పార్టీల మిత్రులు, ప్రత్యర్థులు మారిపోతూ ఉంటారు. ప్రతిసారీ ఏదో ఒక ధర్మయుద్ధం జరుగుతోందన్న భ్రమ కలుగుతుంటుంది. నిజంగా ఆ పోరాటాలలో ప్రజలకు పనికివచ్చే విలువలేవైనా ఉంటాయా? కేవలం, బలహీన ప్రజాస్వామ్యం మీద బలమైన ఆశ కలిగించే విన్యాసాలు మాత్రమేనా? సుప్రీంకోర్టుతో సహా న్యాయవ్యవస్థ అంతా ఒక తెలియని ఒత్తిడిలో ఉన్నదని తెలుస్తూనే ఉన్నది. విచారణ కూడా ఆరంభం కాని కేసుల్లో ఆరేడేళ్ల నుంచి సుదీర్ఘ నిర్బంధంలో ఉన్న మేధావులు ఉన్నారు. ప్రబీర్ పురుకాయస్థ అనే ప్రముఖ పాత్రికేయుడు, ప్రజాస్వామ్యవాది పోయిన ఏడాది అక్టోబర్ నుంచి నిర్బంధంలోనే ఉన్నారు. దర్యాప్తు సంస్థల దాడులకు, అధికారపార్టీ ఎలక్టోరల్ బాండ్లకు అవినాభావ సంబంధం ఉన్నట్టుగా పచ్చిగా తెలిసిపోతూ ఉన్నా, భారతీయ సమాజం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నది. దేశం కోసం ధర్మం కోసం ఏమైనా మాట్లాడవచ్చునని భావించే అధినాయకుడు, ప్రజాస్వామ్యం మనదేశంలోనే పుట్టిందని, రాజ్యాంగంలోనే సనాతన ధర్మం ఉన్నదని ఉద్ఘాటిస్తున్నారు. జాతీయ మీడియా పరవశించిపోయి, నాయకుడి ప్రతిమాటకీ పవిత్రార్థాలను ప్రతిపాదిస్తోంది. చర్చలు, ప్రజాస్వామ్య ప్రక్రియలు అన్నీ వృథా అని, కశ్మీర్ మీద సాహస, కఠిన చర్య తీసుకుని నిర్బంధశాంతిని సాధించారు. పెట్టుబడులకు కొత్త స్వర్గం తెరచుకున్నదని కార్పొరేట్ లోకం సంబరపడింది. ఛత్తీస్‌గఢ్‌లో చర్చలకు రమ్మని ఒకవైపు ఆహ్వానిస్తూనే, మూడు నెలల్లో వందమందిని నిర్మూలించి, ఆదివాసుల నుంచి అడవికి విముక్తి సాధించే ప్రయత్నం చేస్తున్నారు. మధ్యభారతంలోని దండకారణ్యంలో గనివనరులకు ఇక రెక్కలు రావచ్చు. బలశాలి ప్రభుత్వంలోనే ఇవన్నీ సాధ్యమని బాహాటంగానే చెప్పుకుంటున్నారు. మరింత బలం ఇమ్మని, అసలు చిత్రం చూపిస్తామని ఆశపెడుతున్నారు. ఇవన్నీ సరే, మరి ఈ బాహుబలి పార్టీ మీద పోరాడే కూటమికి, శక్తి లేకపోవచ్చు కానీ, సంకల్పం అయినా ఉన్నదా? కోరలూ కొమ్ములూ తానే తొడిగితే, బీజేపీ హయాంలో విషాన్ని కూడా నింపుకున్న ఊపాను రద్దు చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కాకపోయినా చెవిలో అయినా చెప్పగలదా? న్యాయవ్యవస్థ వెన్నెముకను సరిచేయగలదా? జైళ్లలో దట్టించిపెట్టిన అసమ్మతికి స్వేచ్ఛ ఇవ్వగలదా? దేశం నాడీవ్యవస్థ అంతటా వ్యాపించిన అసహన, విద్వేష, విభజన కాలుష్యాన్ని ప్రక్షాళన చేయగలదా? కాంగ్రెస్ పార్టీ కానీ, అది భాగంగా ఉన్న ఇండియా కూటమి కానీ, అటువంటి మాటలు మాట్లాడగలిగే శక్తి కూడా లేని నీరసస్థితిలో ఉన్నాయి. వారికి జవసత్వాలు వస్తే వాళ్లూ ఎట్లా వ్యవహరించగలరో మనకు తెలుసు. బలహీన పక్షమని సానుభూతి చూపవచ్చును కానీ, బాధితులై ఉండీ ప్రతిఘటించలేని భీరుత్వాన్ని మాత్రం ఎట్లా అర్థం చేసుకోగలం? ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా ఎటువంటి మార్పూ అనుభవంలోకి రాని ప్రజాశ్రేణులే ఇప్పుడు దేశంలో, ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగడుతున్నాయి. భ్రమతో కాక, అవసరంతో అవగాహనతో కలసి నడుస్తున్నాయి. అన్నమైతేనేమిరా, మరి, సున్నమైతేనేమిరా అని పాడుకునే బైరాగి కూడా, తినడానికి ఏదో ఒకదాన్ని ఎంచుకోవలసిందే. పరమ తాత్విక ప్రశ్నలకు కూడా ఒక్కోసారి పచ్చి భౌతికమయిన సమాధానాలే ఉంటాయి. అన్ని రాజకీయ పక్షాలూ ఒకేతాను ముక్కలే అని, అందరు రాజకీయవాదుల డిఎన్ఎ ఒక్కటే అని స్థూల సత్యాలుగా భావించడం ఓకే. కానీ, ఒక్కో ముక్కను ఒక్కోసారి అధికారానికి తీసుకువచ్చే చిన్న అవకాశం ఓటర్లకు ఉన్నది. ఓటరు అభీష్టాన్ని హైజాక్ చేసే అనేకమార్గాల వల్ల, ఉన్న చిన్నపాటి ఎంపిక అవకాశం కూడా గాలికిపోతోంది. అయినప్పటికీ, ఎన్నికల వేళ, ప్రజల తరఫున ఒక ఎజెండాను ప్రచారంలో పెట్టి, దానికీ ఓటింగ్‌కూ సాధ్యమైనంతగా ముడివేయడానికి వీలయిన చోట్ల ప్రజాస్వామిక శక్తులు పనిచేస్తూ వస్తున్నాయి. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు మాత్రమే కాదు. సమస్త ప్రజాజీవనరంగాలలోను అమలుజరగవలసిన విలువ ప్రజాస్వామ్యం. సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా, ప్రజాస్వామ్యం సమానత్వ భావనకు, సమానావకాశాలకు ఒక ప్రాతిపదిక. ప్రజలు తమ వ్యవహారాలను నిర్వహించడానికి కావలసిన అధికారరాజకీయ శ్రేణిని ఎంచుకుంటారు. ప్రజల పేరు మీద అధికారానికి వచ్చినవారు, అధికారయంత్రాంగం, ఇతర పాలనా వ్యవస్థల ద్వారా గౌరవప్రదమైన సామూహిక సంక్షేమాన్ని, అభివృద్ధిని సాధించాలి, నిర్వహించాలి. కానీ, ప్రభుత్వాలు ఏమిచేస్తున్నాయి? ప్రజలందరి సమష్టి సంపద అయిన వనరులను స్వార్థ వ్యక్తులకు, సంస్థలకు మళ్లిస్తున్నాయి. ప్రతిప్రభుత్వ కార్యక్రమంలోనూ ప్రజల సొమ్ము అపహరణకు వీలు కల్పిస్తున్నాయి. సామాజిక, ఆర్థిక అంతరాలను కాపాడడానికి అణచివేతను ప్రయోగిస్తున్నాయి. ఈ అసమాన, అన్యాయ సామాజిక, రాజకీయ వ్యవస్థ నుంచి ఆవిర్భవించి, దాని నియమాలకు లోబడి పనిచేసే రాజకీయపక్షాలు, విప్లవాత్మకంగా వ్యవహరిస్తాయని ఆశించలేము. ఎన్నికల సమయంలో మాత్రమే తమ అభీష్టాన్ని తెలిపి, ఆ తరువాత ప్రభుత్వాల నుంచి ఆశించడం మాత్రమే చేస్తే, ప్రజలు సాధించేది స్వల్పమే. ప్రజాస్వామ్యాన్ని సకలరంగాలలో అమలుజరిపేందుకు ప్రజలు ప్రయత్నిస్తేనే దాత, గ్రహీత సంబంధం తొలగిపోయి, భాగస్వామ్య భావన ఏర్పడుతుంది. వర్తమానాన్ని మాత్రమే మదింపు వేస్తే, భారత ప్రజాస్వామ్యం అత్యంత నాసిరకమైన, అమానవీయమైన స్థితిలో ఉన్నది, అయితే, ఇది అంతకు మునుపున్న స్థితి కంటె మెరుగైనదే. గత ఏడున్నర దశాబ్దాలలో భారత ప్రజాస్వామ్యం నాణ్యత క్రమంగా పెరుగుతూ వస్తోంది.

## జిల్లా కేంద్రంలో సర్కారు భూములు కబ్జా

**మంచిర్యాల :** జిల్లా కేంద్రంలో సర్కారు భూములు అన్యాక్రాంతం అవుతున్నా అడిగే వారు కరువయ్యారు. రాత్రికి రాత్రే స్థలాన్ని చదును చేసి నిర్మాణాలు చేపట్టినా అధికారులు పట్టించుకోక పోవడం అను మానాలకు తావిస్తోంది. పట్టణ నడిబొడ్డున కార్మెల్ స్కూల్ వెనుక వైపు, రాళ్లవాగు ఒడ్డున ఈ తతంగం కొద్ది రోజు లుగా జరుగుతోంది. రాళ్లవాగు సమీపంలో సుమారు 15 ఎకరాల్లో ఇనామ్ భూములున్నాయి. ఈ భూములను ఆనుకొనే సర్వే నెంబరు 283లో 14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అలాగే సర్వే నెంబరు 283/1 లో 1.32 ఎకరాల లావుని పట్టా భూమి ఉంది. సర్కారు భూమి సర్వే నెంబరు 283/3గా విభజిస్తూ నాలుగేళ్ల క్రితమే చేతులు మారింది. 2019లో అందులోని 1.25 ఎకరాలను కొందరు నాలా (వ్యవసాయేతర భూమి) కన్వర్షన్ కోసం దరఖాస్తు చేయగా అప్పటి అధికారులు అనుమతులు జారీ చేశారు. స్థానికుల ఫిర్యాదుతో సదరు స్థలంలో సర్వే నిర్వహించిన అధికారులు చట్ట విరుద్ధంగా నాలా కన్వర్షన్ చేశారని పేర్కొంటూ దరఖాస్తుదారులకు ఫీజుల రూపేణ రూ.10 లక్షల వరకు జరిమానా విధించారు. స్థలం చుట్టూ బౌండరీలు ఏర్పాటు చేశారు. అనంత రం హద్దురాళ్లను దాటి మరొకసారి అక్రమ నిర్మాణాలు వెలిశాయి. స్థానికుల ఫిర్యాదుతో అప్పటి అధికారులు ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను పూర్తిగా తొలగించారు. తాజాగా రెండు రోజుల క్రితం మళ్లీ అక్రమ నిర్మాణాలు వెలిశాయి. భూమిని చదును చేసి, తాత్కాలిక షెడ్లు నిర్మించడంతోపాటు ప్రహరీలు నిర్మించి ఆక్రమించారు. భూముల్లో నిర్మాణాలు చేపట్టిన వారు సర్వే నెంబరు 282 అని చెబుతుండగా, ధరణి పోర్టల్‌లో నోషనల్ ఖాతా ఇళ్ల స్థలాలుగా ఉంది. ఇదిలా ఉండగా సర్వే నెంబరు 283కి సంబంధించిన భూమి నిషేధిత జాబితాలో ఉండగా, పక్క సర్వే నెంబరు పేరుతో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినట్లు సమాచారం. సర్వే నెంబరు 283లో ఉన్న 14 ఎకరాల భూములు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం చదరపు గజం ఒక్కంటికి రూ.15వేలు పై చిలుకు పలుకుతోంది. పట్టణ నడిబొడ్డున, చుట్టూ నివాస గృహాలు ఉండటంతోపాటు భూమి ఖాళీగా ఉండటంతో కబ్జాదారుల కళ్లు దానిపై పడుతున్నాయి.

## పొన్నం ప్రభాకర్ కు పిచ్చి పట్టినట్లుంది...!


### వెంటనే ట్రీట్ మెంట్ చేయించండి....!

కరీంనగర్ : లిక్కర్ స్కాం నిందితుడు వ్యాపారవేత్త శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇవ్వగానే బెయిల్ వచ్చిందంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధమేందని ప్రశ్నించింది. పొన్నం వ్యాఖ్యలు న్యాయ స్థానాన్నే అవమానించేలా ఉన్నాయని మండిపడింది. పొన్నం తీరును చూస్తుంటే ఆయనకు పిచ్చి పట్టినట్లుందని అనుమానం వ్యక్తం చేసింది. తక్షణమే ట్రీట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. గౌరవ న్యాయ స్థానం సైతం పొన్నం వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఎవరెన్ని కుట్రలు చేసినా బండి సంజయ్ కుమార్ 4 నుండి 5 లక్షల బంపర్ మెజారిటీతో ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించబోతున్నారని ధీమా వ్యక్తం చేసింది. గురువారం కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో ఎస్.కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, కుమ్మరి శంకర్, కరండ్ల మధుకర్, రమణారెడ్డి, సొల్లు అజయ్ వర్మ తదితరులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఎస్ కుమార్ మాట్లాడుతూ? “కాంగ్రెస్ రాష్ట్ర నేతలు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. చివరకు సుప్రీంకోర్టుపై కూడా మాట్లాడే పరిస్థితి వచ్చింది. మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయ వ్యవస్థపై కూడా అభాండాలు మోపుతున్నారు.. తన స్థాయికి మించి బీజేపీ నేతలపై మాట్లాడుతున్నారు?బూతులు మాట్లాడితే, తిడితే పేరొస్తుందనుకుంటే పొరపాటు. బీఆర్ఎస్ నేతలు కూడా గతంలో ఇట్లనే మాట్లాడితే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ నేతలది కూడా బీఆర్ఎస్ యూనివర్శిటీలోనే చదువుకున్నట్లున్నారు.. లిక్కర్ స్కాంలో నిందితుడు శరత్ చంద్రారెడ్డి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇచ్చినందుకు ప్రతిఫలంగానే బెయిల్ వచ్చిందని పొన్నం మాట్లాడటం సిగ్గు చేటు. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధమేంది? పొన్నం వ్యాఖ్యలను న్యాయ వ్యవస్థ సీరియస్ గా తీసుకోవాలి? కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బండి సంజయ్ 4 నుండి 5 లక్షల మెజారిటీతో గెలవబోతున్నారని తేలడంతో పొన్నంకు భయం పట్టుకుంది. కాంగ్రెస్ నుండి అభ్యర్థే కరువయ్యారు. ఈ ఆందోళనతోనే పొన్నం ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నరు?దేశంలో ఏ సర్వే చూసినా నరేంద్రమోదీ ప్రభుత్వానికి 400 సీట్లు వస్తాయని తేలడంతో కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నరు.”అని వ్యాఖ్యానించారు. అనంతరం సంగప్ప మాట్లాడుతూ.. “ఎవరైనా మంత్రి అయితే వారి గౌరవం పెరిగేలా వ్యవహరిస్తారు.. కానీ పొన్నం ప్రభాకర్ మాత్రం మంత్రి కాగానే తన స్థాయిని తానే తగ్గించుకునేలా మాట్లాడుతున్నరు. బీజేపీపైన, మోదీపైన, ఎంపీపైన అడ్డగోలుగా మాట్లాడుతున్నరు.. పొన్నం ప్రభాకర్? నీ స్థాయి ఏమిటో కరీంనగర్ ప్రజలను అడిగితే తెలుస్తుంది. కరీంనగర్ లో నీకు రాజకీయ భవిష్యత్తు లేదని తెలిసి.. హుస్నాబాద్ పారిపోయినవ్. నువ్వా ప్రధాని గురించి మాట్లాడేది. దేశ సేవ కోసం కుటుంబాన్ని పక్కన పెట్టిన మహానేత. ఆయనపై అవినీతి ఆరోపణలు చేస్తావా? ఎలక్ట్రోరల్ బాండ్స్ కాంగ్రెస్ సహా అన్ని పార్టీలకు వచ్చినయ్. రాజకీయాల్లో నల్లధనం ఉండకూడదనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం దేశ చరిత్రలోనే సంచలనమైన ఎలక్ట్రోరల్ బాండ్స్ విధానాన్ని తీసుకొచ్చారు.. నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ విధానం తీసుకొస్తే? నల్లధనంపై ఆధారపడ్డ కాంగ్రెస్ అల్లాడిపోయింది. డీజిల్ కు కూడా పైసల్లేవని గగ్గోలు పెడుతోంది? సుప్రీంకోర్టు ద్వారా శరత్ చంద్రారెడ్డికి బెయిల్ వచ్చింది.. కానీ పొన్నం వ్యాఖ్యలు సుప్రీంకోర్టునే అవమానించినట్లున్నాయి. వెంటనే గౌరవ సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి. సుమోటోగా తీసుకుని పొన్నంపై చర్యలు తీసుకోవాలి. జైల్లో వేయాలి. బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత పొన్నం లేదు. నిజాయితీ రాజకీయాలకు, ప్రజాసేవకు నిదర్శనం బండి సంజయ్. మోదీ, బండి సంజయ్ లను విమర్శించడమంటే? ఆకాశంపై ఉమ్మేసినట్లే ఉంటుందని గుర్తుంచుకుని మాట్లాడాలి?ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇస్తే బెయిల్ ఎట్లా వస్తది? మీ ఇంట్లో లాయర్లు ఉన్నరు కదా? వెంటనే వెళ్లి తెలుసుకో? నాకు తెలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ కు మెంటల్ బ్యాలెన్స్ తప్పినట్లుంది.

# హిందూత్వ ఎజెండా గట్టెక్కిస్తుందా...?

ప్రజల బాధలు, గాధలు, దు:ఖాలు, నిట్టూర్పులు, కండ్లనీళ్ల తుడవటం, ఇంటిల్లి పాదినీ కలవటం, ఓటు కోసం బతిమిలాడటం, దేబురించడం, అడుక్కోవటం అంతా ఓ దండుగ మారిపనిగా, ఔడ్డేటెడ్ వ్యవహారంగా భావించినట్టు ఉంది భారతీయ జనతా పార్టీ. పదేండ్ల అధికార అహంతో తెగించిందన్న విషయాన్ని ఆదివారం వారు విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో చెప్పకనే చెబుతోంది. వికసిత భారత్, అచ్ఛేదిన్, అమృత్‌కాల్ ఇత్యాది అద్భుతపదజాలంతో ఎన్నికల్లో ఘన విజయాలు సాధించాలని బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో దిశానిర్దేశం చేస్తుంటే, దేశంలో పరిస్థితులు అంత పచ్చగా ఏమీ లేవని, పైగా దిగజారిపోతున్నాయని ఇటీవల వెలువడిన నివేదికలు ఎండగడుతున్నాయి. రైతులు, యువకులు, మహిళలు, పేదలే తమకు ముఖ్యమని చెప్పిన బీజేపీ.. చివరకు తమ మేనిఫెస్టోలో వారినే విస్మరించింది. మరి వీరు లేని 'వికసిత భారత్'నా బీజేపీ కోరుకోంటుంది? అసలు ఏ వర్గానికీ మేలు చేయని ఎన్నికల ప్రణాళికను కమలదళం అందమైన అబద్ధాలతో వండివార్చింది. బ్రిటీషు ఏలుబడిలో కంటే మోడీ పాలన లోనే భారతదేశంలో అసమానతలు అధికంగా ఉన్నాయని వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్ అధ్యయనపత్రం హెచ్చరికలను పట్టించుకోని కమలనాధులు బీజేపీ సంకల్ప పత్రం పేరుతో 'సంవిధాన్ బద్ లో పత్ర' ను విడుదల చేశారు. హిందూత్వ ఎజెండాతో మరోసారి అధికారంలోకి రావాలన్న కాంక్షతో హామీలను గుప్పిస్తున్నది. ముఖ్యంగా జమ్మూకాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించే 370 ఆర్టికల్‌ను రద్దు చేయడం, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఉమ్మడి పౌరస్మృతిని అమల్లోకి తెస్తామని ఆ పార్టీ చెబుతున్నది. ఆర్థికంగా దేశాన్ని ప్రపంచంలోనే మూడో స్థానంలోకి తీసుకొస్తామని ఇంతకు మించిన ప్రగతి ఏ దేశంలోనైనా సాధ్యమవుతుందా అని ఆ పార్టీ ప్రశ్నిస్తున్నది. కీలకమైన నిరుద్యోగం, పేదరికం, ధరల మంట గురించి ఆ పార్టీ ప్రస్తావించడం లేదు. అయితే అయోధ్యలో రామ మందిరం లాంటి భావోద్వేగ ఎజెండాతో మూడోసారి ఓట్లు కొల్లగొట్టాలని ఆలోచిస్తున్నది. గత పదేండ్లలో తమ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న నయా భారత్‌ను అడ్డుకోవడం అసాధ్యమని సాక్షాత్తు ప్రధాన మంత్రే సెలవిస్తున్నారు. కానీ, ఆకలి నుంచి ఆనందం వరకూ ప్రతీ విషయంలోనూ పరిస్థితులు దిగజారాయని, ఇరుగుపొరుగు చిన్నాచితకా దేశాలకంటే మన పరిస్థితి అత్యంత దయనీయమని అనేక సర్వేలు ప్రకటించాయి. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ అందుకు విరుద్ధంగా రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరుపుతున్నారు. ఎంఎస్‌పీ అమలు ప్రస్తావన లేని ఎన్నికల ప్రణాళికలో వివాదాస్పద సిఎఎ అమలుకు మాత్రం హామీ ఇచ్చింది. అంతే కాదు, ప్రతి పదేండ్లకోకసారి జరిగే జన గణనను చేపట్టని అధికార పార్టీ... లౌకిక భారతాన్ని విచ్ఛిన్నం చేసే వినాశకర పౌరసత్వ చట్ట సవరణ- 2019ని ఎన్నికలనంతరం అమలు చేస్తామని చెప్పింది. 'మోడీ గ్యారంటీ అంటే 24 క్యారెట్ల బంగారం వంటిది. అందుకే మాది ప్రపంచ పార్టీల మేనిఫెస్టోల్లోనే గోల్డ్ స్టాండర్డ్ మేనిఫెస్టో' అని బీజేపీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మరి 'జన్‌ధన్' ఖాతాలో రూ.15 లక్షల నగదు వేస్తమన్న హామీ సంగతేంటి? 2014 మ్యానిఫెస్టోలో ఏడాదికి 2 కోట్ల చొప్పున ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. పదేండ్లలో ఆ హామీ అమలు కాలేదు. ఈసారి అసలు ఉద్యోగాల ముచ్చటే మ్యానిఫెస్టోలో పెట్టలేదు. కానీ, గిగ్ వర్కర్లకు ముద్రా లోన్‌ల కింద రూ.20లక్షల లోన్ ఇస్తామని చెబుతోంది. ఉపాధికి మౌలిక సదుపాయాలు కల్పించగుండా రూ.20లక్షల లోన్ ఇచ్చినా.. రూ.60 లక్షల లోన్ ఇచ్చినా ఉపయోగం ఏంటి? ప్రభుత్వ పరంగా నిర్వహించిన జీ20 దేశాల సదస్సును కూడా వీరి ఖాతాలో వేసుకుంటున్నారు. అంతే కాదు భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించి సత్తా చాటుతాం అని కూడా వీరి మేనిఫెస్టోలో పేర్కొన్నారు. జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించిన ఎన్నికల ప్రణాళికలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరల అదుపు గురించి లేకపోవడం వైచిత్రి. ''ఉచితాల పేరుతో అధికారంలోకి రావాలన్న యావే తప్ప, వీటి వల్ల ఆర్థిక వ్యవస్థ నాశనమవు తుందన్న ధ్యాసే ప్రతిపక్షాలకు లేద''న్న ప్రధానమంత్రి, పదేండ్లలో చేసిందేమీ లేకపోవడంతో ఈ సారి ఎన్నికల్లో గెలిపిస్తే ఉచిత రేషన్, ఉచిత విద్యుత్, ఉచిత వైద్యం, ఉచిత ఇండ్లు పేరుతో ''ఉచిత పథకాల'' జపం చేస్తున్నారు. వివిధ రాష్ట్రాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే, వాటిని తప్పు పట్టిన మోడీ తన మ్యానిఫెస్టోలో మాత్రం మొత్తం ఉచిత పథకాల హామీనే ఇచ్చారు. ఆయన ప్రభుత్వం గడిచిన పదేండ్లలో అమలు చేసిన పథకాలన్నీ అవసరమైన కొందరికే పరిమితం చేశారట..! రేషన్ బియ్యమైనా, రైతులకు ఆర్థిక సహాయమైనా, ఉచిత వైద్యమైనా, ఉచిత ఇండ్లయినా అదే జరిగింది. సుస్థిరత, సమర్థత, భద్రత, సంకల్ప్ లాంటి గంభీరమైన మాటలు జోడించి పేజీలు నింపారే తప్ప, నిజంగా భారతీయ సమాజం ఇవ్వాల ఏమి కోరుకుం టున్నదో గుర్తించి, దానిపై పార్టీ విధానం ప్రకటించలేదు. బహుశా, ఇదే బీజేపీ విధానమేమో..! పదేండ్ల అధికార అహంతో తెగించిందన్న విషయాన్ని ఆదివారం వారు విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో చెప్పకనే చెబుతోంది. వికసిత భారత్, అచ్ఛేదిన్, అమృత్‌కాల్ ఇత్యాది అద్భుతపదజాలంతో ఎన్నికల్లో ఘన విజయాలు సాధించాలని బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో దిశానిర్దేశం చేస్తుంటే, దేశంలో పరిస్థితులు అంత పచ్చగా ఏమీ లేవని, పైగా దిగజారిపోతున్నాయని ఇటీవల వెలువడిన నివేదికలు ఎండగడుతున్నాయి.

# ప్రపంచంలో బెస్ట్ ఎయిర్‌పోర్ట్ ఇదే...




ఖతార్ రాజధాని దోహాలోని హమద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యుత్తమ విమానాశ్రయంగా నిలిచింది. లండన్‌కు చెందిన పరిశోధనా సంస్థ స్కైట్రాక్స్ ఇటీవల పరిశోధన నిర్వహించి విడుదల చేసిన ర్యాంకుల్లో దోహా హమద్ ఎయిర్‌పోర్ట్ 2024 సంవత్సరానికి గానూ ప్రపంచంలోనే బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా ఎంపికైంది. ప్రయాణికులు చెక్-ఇన్ విధానాలు, రాకపోకలు, షాపింగ్, భద్రత, ఇమ్మిగ్రేషన్, నిష్క్రమణ ప్రక్రియలు తదితర అంశాలపై 2023 ఆగస్టు నుంచి 2024 ఫిబ్రవరి మధ్య కాలంలో నిర్వహించిన సమగ్ర గ్లోబల్ సర్వే ఆధారంగా స్కైట్రాక్స్ ర్యాంకులు విడుదల చేసింది. జర్మనీలో ఏప్రిల్ 17న 2024 వరల్డ్ ఎయిర్‌పోర్ట్ అవార్డుల కార్యక్రమం జరిగింది. స్కైట్రాక్స్ ర్యాంకుల్లో దోహా హమద్ ఎయిర్‌పోర్ట్ మొదటి స్థానం సాధించగా సింగపూర్‌లోని చాంగి విమానాశ్రయం రెండో స్థానంలో నిలిచింది.ల దక్షిణ కొరియాలోని ఇంచియాన్ అంతర్జాతీయ విమానాశ్రయం మూడో స్థానంలో నిలిచింది. ఇక భారత్ విషయానికి వస్తే ఈ జాబితాలో మొదటి వంద విమానాశ్రయాలలో నాలుగు మాత్రమే భారత్‌కు చెందిన ఎయిర్‌పోర్టులు ఉన్నాయి.

# 'ఓటుకు నోటు' కేసు వాయిదా....!



న్యూఢిల్లీ: 'ఓటుకు నోటు కేసు'కు సంబంధించిన వైసిపి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు జులై 24కు వాయిదా వేసింది.

అయితే జులై 24 తరువాత మరోసారి వాయిదాలు కోరవద్దని తెలంగాణ ప్రభుత్వం, చంద్రబాబు తరపున న్యాయవాదులకు సూచించింది. ఈ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును నిందితుడిగా చేర్చాలని, దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని సుప్రీంకోర్టును కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్ విఎన్ భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి, తెలంగాణ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్, చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, పిటిషనర్ ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున సీనియర్ న్యాయవాది బసంత్ హాజరయ్యారు. కేసు విచారణ ప్రారంభం కాగానే ఈ కేసులో చట్టానికి సంబంధించి అనేక అంశాలు ముడిపడి ఉన్నాయని, ఆ వివరాలను అందించేందుకు సమయం కావాలని తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టును కోరారు.

ఈ విజ్ఞప్తులపై స్పందించిన ధర్మాసనం, ఇంకెంత సమయం కావాలని ప్రశ్నించింది. ఇందుకు రెండు వారాల్లో కేసుతో ముడిపడి ఉన్న వివరాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మేనకా గురుస్వామి కోర్టుకు నివేదించారు. మరోవైపు చంద్రబాబు తరపున సిద్ధార్థ లూథ్రా జోక్యం చేసుకుని తాము వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉన్నామని కోర్టుకు తెలిపారు. అయితే జులై చివరి వారంలో వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉండాలని ధర్మాసనం తేల్చి చెప్పింది. తదుపరి విచారణ జులై 24కు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.

# పండ్లరసంలో లవిషం కలిపారు...!



**ఆర్కేనగర్ :** నిన్న ఎన్నికల ప్రచారంలో ఎవరో పండ్ల రసంలో విషం కలిపి ఇచ్చారని దాని ఫలితంగానే తాను ఇప్పుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని నటుడు మన్సూర్ అలీఖాన్ ఆరోపిస్తూ శుక్రవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. వేలూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి, నటుడు మన్సూర్ అలీఖాన్ అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ప్రచారానికి చివరిరోజు కావడంతో ముమ్మరంగా ఓట్లు అభ్యర్థించారు. ఆ సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతతకు లోనవడంతో వెంటనే అలీఖాన్‌ను గుడియాత్తంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స తర్వాత చెన్నై కేకేనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఐసియులో చికిత్స పొందుతున్నారు. తనకు పండ్లరసంలో ఎవరో విషం కలిపి ఇచ్చారని ఆరోపిస్తూ... మన్సూర్ అలీఖాన్ ప్రకటన విడుదల చేశారు. తాను గుడియాత్తం సంత నుంచి ఇంటికి బయలుదేరుతున్నప్పుడు దారిలో కొందరు పండ్లరసం, మజ్జిగ ఇచ్చారని%ã% పండ్లరసం తాగిన కొద్ది నిమిషాలకే కళ్లు తిరిగి గుండెల్లో నొప్పి వచ్చిందన్నారు. ప్రస్తుతం చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నానని ప్రకటనలో పేర్కొన్నారు.

# పాలస్తీనాకు శాశ్వత సభ్యత్వ తీర్మానం.....
## వీటో పవర్ వాడిన అమెరికా

ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వాన్ని కల్పించాలని కోరుతూ పాలస్తీనా ప్రవేశపెట్టిన తీర్మాణాన్ని అమెరికా అడ్డుకుంది. తీర్మానంపై ఓటింగ్ సమయంలో అగ్రరాజ్యం అమెరికా వీటో పవర్‌ను వినియోగించింది. 193 దేశాలు సభ్యతం గల ఐరాసలో పాలస్తీనాకు శాశ్వత సభ్యత్వం కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానంపై గురువారం భద్రతా మండలిలో ఓటింగ్ జరిగింది. ఈ ఓటింగ్ సందర్భంగా 12 కౌన్సిల్ సభ్యదేశాలు పాలస్తీనా తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశాయి. ఇక.. బ్రిటన్, స్విట్జర్లాండ్ దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. అమెరికా వీటో ఉపయోగించటంతో ఈ తీర్మానం వీగిపోయింది.'రెండు దేశాల సమస్య పరిష్కారానికి అమెరికా ఎప్పుడూ మద్దతు ఇస్తుంది. ఈ ఓటు పాలస్తీనా ప్రత్యేక దేశానికి వ్యతిరేకమైంది కాదు. అయితే ఇరు దేశాల మధ్య పత్యక్ష చర్చల ద్వారా మాత్రమే సమస్యకు పరిష్కారం లభిస్తుంది' అని యూఎన్‌లో యూఎస్




డిప్యూటీ రాయబారి రాబర్ట్ వుడ్ భద్రతామండలికి తెలిపారు. తీర్మానాన్ని అమెరికా వీటో చేయటంపై పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. 'పాలస్తీనా శాశ్వత సభ్యత్వానికి సంబంధించిన తీర్మానాన్ని అమెరికా వీటో చేయటం చాలా అనైతికం, అన్యాయం' అని అన్నారు.

# కెన్యాలో కుప్పకూలిన మిలిటరీ హెలికాప్టర్...!



**నైరోబీ :** కెన్యాలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆ దేశ డిఫెన్స్ చీఫ్ జనరల్ ఫ్రాన్సిస్ ఒమొండి ఒగొల్లా(61)తో పాటు తొమ్మిది మంది మిలిటరీ ఉన్నతాధికారులు చనిపోయారు. రాజధాని నైరోబీ నుంచి 400 కి.మీ దూరంలో ఉన్న మారుమూల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు అధ్యక్షుడు విలియం రూటో తెలిపారు. కెన్యా స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.20 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. తీవ్ర విచారంతో ఈ విషయాన్ని వెల్లడిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద వార్త తెలియడంతో జాతీయ భద్రతా కౌన్సిల్‌తో అధ్యక్షుడు రూటో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ప్రమాదానికి కారణాలు తెలుసుకోవడానికి దేశ ఎయిర్ ఫోర్స్ బృందం అక్కడికి బయలుదేరినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు దేశంలో సంతాప దినాలు పాటించాలని అధ్యక్షుడు ప్రకటించారు. రాజధాని నైరోబీ నుంచి 400 కి.మీ దూరంలో ఉన్న మారుమూల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు అధ్యక్షుడు విలియం రూటో తెలిపారు. కెన్యా స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.20 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. పరాక్రమవంతులైన జనరల్స్, గాలంట్ అధికారులు, సర్వీస్ మెన్, ఒక మహిళా అధికారిని మాతృభూమి కోల్పోయినట్లు రూటో పేర్కొన్నారు. పైలట్ అయిన ఒగొల్లా ఏడాది మాత్రమే బాధ్యతలు చేపట్టారు. 40 ఏళ్లుగా ఆయన మిలిటరీలో సేవలు అందిస్తున్నారు. గత 12 నెలల కాలంలో ఐదు కెన్యా మిలిటరీ హెలికాప్టర్లు కూలిపోయినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. రాజధాని నైరోబీ నుంచి 400 కి.మీ దూరంలో ఉన్న మారుమూల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు అధ్యక్షుడు విలియం రూటో తెలిపారు. కెన్యా స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.20 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. తీవ్ర విచారంతో ఈ విషయాన్ని వెల్లడిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద వార్త తెలియడంతో జాతీయ భద్రతా కౌన్సిల్‌తో అధ్యక్షుడు రూటో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ఓటేసిన ప్రముఖులు..!



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల తొలి దశ పోలింగ్ శుక్రవారం కొనసాగుతోంది. ఈ విడతలో భాగంగా మొత్తం 102 లోక్‌సభ స్థానాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలోని శాసనసభ స్థానాల్లోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈరోజు ఉదయం చెన్నైలోని ఓ పోలింగ్ బూత్ వద్దకు తన భార్యతో కలిసి వచ్చి ఓటు వేశారు. సినీనటులు రాధికా-శరత్ కుమార్ కుటుంబం ఓటు వేసింది. ప్రముఖ నటుడు రజనీకాంత్ చెన్నైలోని స్టెల్లా మేరీస్ కాలేజ్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు వేయడం ప్రజల కర్తవ్యమని, అందుకే ప్రతి ఒక్కరూ ఆ హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ విడతలో భాగంగా మొత్తం 102 లోక్‌సభ స్థానాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలోని శాసనసభ స్థానాల్లోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.

# ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రం ఈ పండు......!




బొప్పాయి.. ఒక రుచికరమైన, ఆరోగ్యకరమైన పండు.. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ ఎ, విటమిన్ సి, పాపైన్, ఫైబర్ వంటి మూలకాలు ఇందులో ఉంటాయి. బొప్పాయి తినడానికి రుచిగా ఉండటమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది.. మీరు బొప్పాయిని మీ ఆహారంలో అనేక విధాలుగా చేర్చుకోవచ్చు. అయితే ఉదయం వేళ ఖాళీ కడుపుతో దీన్ని తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, కొంతమందిక బొప్పాయిని ఖాళీ కడుపుతో తినడం హానికరమని కూడా హెచ్చరిస్తున్నారు. బొప్పాయిని ఖాళీ కడుపుతో తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలతోపాటు.. ఎవరు బొప్పాయిని తినకూడదో ఇప్పుడు తెలుసుకోండి..NIH లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. బొప్పాయిలో ఉండే పాపైన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ ఎంజైమ్ ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. దీని కారణంగా ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. బొప్పాయిని ఖాళీ కడుపుతో తినడం ద్వారా, ఈ ఎంజైమ్ మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది.. దీంతో గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుంచి మీకు ఉపశమనం కలిగిస్తుంది. బొప్పాయి ఒక సహజమైన డిటాక్సిఫైయింగ్ ఏజెంట్.. ఇందులో ఉండే ఫైబర్, విటమిన్ సి శరీరంలోని టాక్సిన్స్ ను తొలగించడంలో సహాయపడుతుంది. అటువంటి పరిస్థితిలో, ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల ఈ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్ మొత్తాన్ని తగ్గిస్తుంది.. మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరం రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బొప్పాయిని ఖాళీ కడుపుతో తినడం ద్వారా, విటమిన్ సి నేరుగా రక్తప్రవాహంలోకి చేరుతుంది. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి శరీరానికి శక్తిని ఇస్తుంది. బొప్పాయి తక్కువ కేలరీలు, ఫైబర్ అధికంగా ఉండే పండు. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది మీరు తక్కువ తినేలా చేయడంతోపాటు బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

# మొటిమలు విటమిన్ లోపం వల్ల వస్తాయా....?




మొహం అందంగా ఉంటేనే ఎవరికి అయినా నచ్చుతుంది. కొంచెం మొటిమలు, మచ్చలు ఉంటే ఇబ్బందిగా అనిపిస్తుంది. ఒకసారి మొటిమలు వస్తే దాని తాలుకు మచ్చలు పోవడం కూడా కష్టమే.మొటిమలు ఉంటే కొందరు ఇతరుల మధ్య మాట్లాడటానికి కూడా ఇబ్బందిగానే ఫీల్ అవుతారు. వీటి సమస్య నుంచి బయటపడటానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ఎవరు ఏ క్రీమ్ గురించి చెబితే ఆ క్రీములను వాడుతుంటారు. కానీ మొటిమల సమస్య నుంచి దూరం అవడం అంత సులభమైన పని కాదు.అదనపు జిడ్డు వల్ల మృతకణాలు బ్యాక్టీరియా చర్మరంధ్రాలలో పేరుకొనిపోయి మొహం మీద మొటిమల రూపంలో వస్తుంటాయి. అయితే ఈ సమస్యకు కూడా విటిమిన్ లు కారణం అంటున్నారు నిపుణులు. విటమిన్ ల లోపం వల్ల మొటిమల సమస్య వచ్చే ఆస్కారం ఎక్కువగా ఉంటుందట. విటమిన్ ఏ లేకపోవడం వల్ల మొటిమలు వస్తాయి. ఇది ఒకరకమైన యాంటీ ఆక్సిడెంట్ ల ఉంటుంది. ఇది మన చర్మాన్ని కాపాడటానికి చాల ముఖ్యంగా పనిచేస్తుంది. ఈ లోపం మీలో ఉంటే పచ్చిమిర్చి, టమోటాలు, క్యారెట్ లను మీ డైట్ లో భాగం చేసుకోండి. విటమిన్ బీ3 లోపం వల్ల కూడా మొటిమల సమస్య ఉంటుంది. ఈ విటమిన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. దీని లోపం వల్ల మొటమలు వస్తాయి. అయితే ఈ విటమిన్ వల్లనే చర్మ కాంతి మరింత మెరుగ్గా ఉంటుంది. ఇక విటమిన్ డి రోగనిరోధక శక్తిని పెంచుతుంది అనే విషయం తెలిసిందే. దీనివల్ల కూడా మొటిమల సమస్యలు వస్తాయి. ఇక ఈ విటమిన్ లోపం ఉండకూడదు అంటే పాలు, గుడ్లు వంటివి తీసుకోవాలి. ఆరోగ్యకరమైన చర్మానికి విటమిన్ ఇ ప్రధాన పాత్ర పోషిస్తుంటుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ ఇ కొల్లాజెన్ ను నిర్మించడం వల్ల చర్మ ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. దీని వల్ల చర్మ కాంతి కూడా మీ సొంతం అవుతుంది. మరి తెలుసుకున్నారు కదా ఏ విటమిన్ ల వల్ల మొటిమలు వస్తాయో.. ఓసారి ఈ విటమిన్ లోపం ఉందో చెక్ చేసుకొని వాటి కోసం తగిన ఆహారం తీసుకోండి

# ఇలా నీళ్లు తాగితే సమస్యలు తప్పవు?



వేసవి కాలంలో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే సమృద్ధిగా నీరు తాగాలి. ఒక్క వేసవి కాలం మాత్రమే కాదు ఏ సీజన్లో అయినా అందంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా నీరు తాగాల్సిందే.ఒక మనిషి అన్నం తినకుండా అయినా బ్రతకగలడేమో కానీ నీరు తాగకుండా మాత్రం ఎక్కువ కాలం బ్రతకలేరు.కాబట్టి ఖచ్చితంగా ప్రతి రోజూ నీళ్లు తాగాలి.ప్రతి రోజూ తాగాల్సినంత నీరు తాగకపోతే శరీరం ఖచ్చితంగా డీహైడ్రేట్ అవుతుందని డాక్టర్లు, డైటీషియన్, బ్యూటీషియన్ సలహాలు ఇస్తూనే ఉంటారు.జుట్టు, చర్మంతోపాటు అన్ని శరీర అవయవాలు సక్రమంగా పనిచేయడానికి నీరు ఖచ్చితంగా చాలా బాగా ఉపయోగపడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే నీరు ఎలా త్రాగితే మరింత ప్రయోజనం పొందుతారు? అసలు నీటిని తాగడానికి సరైన మార్గం ఏమిటి? ప్రతి రోజూ ఎంత మొత్తంలో నీరు తీసుకోవాలి? వంటి విషయాలపై చాలా మందికి కూడా సరైన అవగాహన అనేది ఉండదు.అయితే సంపూర్ణ ఆరోగ్యం కోసం నీరు ఎలా తాగాలో ఇప్పుడు మనం పూర్తిగా తెలుసుకుందాం. తిన్న తర్వాత వెంటనే నీళ్లు తాగుతారు. కానీ ఒక నిర్ణీత సమయం తర్వాత మాత్రమే నీరు త్రాగాలి. ముఖ్యంగా తిన్న వెంటనే నీళ్లు తాగకపోవడమే ఆరోగ్యానికి మంచిది.ముఖ్యంగా వేసవి కాలంలో చాలా మందికి చల్లటి నీరు తాగడం అలవాటు. చాలా మంది నేరుగా రిఫ్రిజిరేటర్ నుంచి నీటిని తాగుతుంటారు. ఈ పద్ధతి కూడా సరైనది కాదు. అత్యంత చల్లగా ఉంటే నీటిని ఒకేసారి మాత్రం అస్సలు తాగకూడదు.అలాగే ఖాళీ కడుపుతో కూడా ఒకేసారి ఎక్కువ నీరు తాగితే వాంతులు అవుతాయి. అలాగే భోజనానికి ముందు లేదా తర్వాత వెంటనే నీరు త్రాగవద్దు. భోజనానికి కొద్దిసేపటి ముందు నీరు త్రాగాలి.ఎల్లప్పుడూ కూడా పడుకుని మాత్రం నీరు త్రాగకూడదు.

# అరటి తొక్కతో అద్భుతమైన ప్రయోజనాలు....!



చర్మ సమస్యల నుండి బయటపడటానికి ప్రజలు ఖరీదైన సౌందర్య సాధనాలను, సౌందర్యం కోసం రకరకాల చికిత్సలను ఆశ్రయిస్తారు. ఇది చాలా డబ్బు ఖర్చు చేయడమే కాకుండా మీ చర్మంపై దుష్ప్రభావాల భయాన్ని కలిగి ఉంటుంది.అదే సమయంలో సహజ వస్తువులు చౌకగా ఉంటాయి. ఎటువంటి హాని కలిగించవు. అరటిపండు మీ ఆరోగ్యానికి, చర్మానికి మాత్రమే కాదు, దాని పై తొక్క మీ చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. చాలా మంది ప్రజలు అరటి తొక్కను విసిరివేస్తారు, అయితే పండిన అరటి తొక్క మీకు అనేక చర్మ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది మరియు చర్మాన్ని ఆరోగ్యంగా మార్చడంలో సహాయపడుతుంది. కాబట్టి దానిని ఉపయోగించడానికి సరైన మార్గం ఏమిటో మాకు తెలియజేయండి. అరటి తొక్కలో ఫైబర్, ఐరన్, కాల్షియం, విటమిన్ B6, B12, జింక్, మెగ్నీషియం, అనేక ఇతర యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి చర్మాన్ని మెరిసేలా చేయడంలో సహాయపడతాయి. మీరు అరటి తొక్క లోపలి భాగంతో మీ చర్మాన్ని మసాజ్ చేయవచ్చు. ఇది లోతైన శుభ్రపరిచే పనిని చేయడమే కాకుండా చర్మాన్ని మృదువుగా చేస్తుంది. అరటి తొక్క లోపలి భాగంలో తేనెను అప్లై చేయడం ద్వారా మీ ముఖానికి మసాజ్ చేయవచ్చు. 8 నుండి 10 నిమిషాల పాటు వృత్తాకార కదలికలో ముఖాన్ని మసాజ్ చేసి, 20 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తర్వాత ముఖం కడుక్కోవాలి. ఇది మీ చర్మానికి మెరుపును తీసుకురావడమే కాకుండా మచ్చలు, ఫైన్ లైన్స్ సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. చాలా మందికి వేళ్లు, కాలి వేళ్లు, మోచేతులు, మోకాళ్లు వంటి ప్రదేశాల్లో చర్మం నల్లబడటం అనే సమస్య ఉంటుంది. అరటిపండు తొక్కతో కూడా మీ ఈ సమస్యను పరిష్కరించవచ్చు. దీని కోసం అరటిపండు తొక్క లోపలి భాగంలో చిటికెడు పసుపు, కొద్దిగా పంచదార తీసుకుని ప్రభావిత ప్రాంతాల్లో వృత్తాకారంలో మసాజ్ చేయాలి. ఇది మృత చర్మ కణాలను క్లియర్ చేస్తుంది. అలాగే క్రమంగా చర్మం నలుపు కూడా పోతుంది. చాలా మంది ప్రజలు అరటి తొక్కను విసిరివేస్తారు, అయితే పండిన అరటి తొక్క మీకు అనేక చర్మ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది మరియు చర్మాన్ని ఆరోగ్యంగా మార్చడంలో సహాయపడుతుంది. కాబట్టి దానిని ఉపయోగించడానికి సరైన మార్గం ఏమిటో మాకు తెలియజేయండి. అరటి తొక్కలో ఫైబర్, ఐరన్, కాల్షియం, విటమిన్ B6, B12, జింక్, మెగ్నీషియం, అనేక ఇతర యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి చర్మాన్ని మెరిసేలా చేయడంలో సహాయపడతాయి. మీరు అరటి తొక్క లోపలి భాగంతో మీ చర్మాన్ని మసాజ్ చేయవచ్చు.

# మధుమేహాలకు మోదుగ పూలతో వైద్యం.....!




డయాబెటిస్ అనేది సైలెంట్ కిల్లర్ వ్యాధి. ఇది గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచానికి పెద్ద ముప్పుగా ఉద్భవించింది. ముఖ్యంగా భారతదేశంలో ఈ తీవ్రమైన వ్యాధి బాధితుల సంఖ్య నిరంతరం పెరుగుతోంది.ఇంకా ఆందోళన కలిగించే విషయమేమిటంటే మధుమేహానికి మందు లేదు. అటువంటి పరిస్థితిలో బాధితుడు తన జీవితాంతం మందులపై ఆధారపడవలసి ఉంటుంది. ఒక్కసారి మధుమేహం వస్తే దాన్ని పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు. అయితే, ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా మీ ఆహారంలో కొన్ని ప్రత్యేక అంశాలను చేర్చుకోవడం ద్వారా మధుమేహాన్ని చాలా వరకు నియంత్రించవచ్చు. అయితే, ఆయుర్వేదంలో సూచించిన అనేక మూలికలు బ్లడ్ షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయని సూచించారు. వీటిని తీసుకోవడం ద్వారా ఈ తీవ్రమైన వ్యాధిని చాలా వరకు అదుపులో ఉంటుందని చెబుతున్నారు. వీటిలో ఒకటి మోదుగ పువ్వు. ఈ పువ్వులతో చేసిన నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల బ్లడ్ షుగర్ అదుపులోకి వస్తుంది.మోదుగ చెట్టు.. త్రిమూర్తులకు అంటే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు నివాసంగా పరిగణిస్తారు. మోదుగ పువ్వుల అందం ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. అలాంటి మోదుగ పువ్వులు యాంటీ హైపర్గ్లైసీమిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. కాబట్టి అవి రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా నియంత్రించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇందుకోసం రెండు మోదుగ పువ్వులను తీసుకుని వాటిని శుభ్రం చేసుకోవాలి.. ఒక బౌల్‌లో 2 కప్పుల నీటిని మరిగించాలి. గ్యాస్‌ను ఆపివేసి, ఈ పువ్వులను వేడి నీటిలో వేయండి. ఆ తరువాత దానిపై మూతపెట్టి ఒక రాత్రంతా అలాగే వదిలేయండి. ఉదయం నిద్రలేచిన తర్వాత ఈ నీటిని వడకట్టి తాగేయాలి. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగుతూ ఉంటే.. బ్లడ్ షుగర్ అదుపులోకి వస్తుంది.

# బొంబాయి రవ్వతో ఇన్ని ప్రయోజనాలా..?



ప్రస్తుతం ఆరోగ్యం పెద్ద సవాలుగా మారుతుంది. మారుతున్న జీవన శైలి, వాతావరణం, ఆహార అలవాట్ల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే సమస్యలు ఎదుర్కోవాల్సిందే. రసాయనాలతో కూడిన ఆహారాల వల్ల ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ముఖ్యంగా ఎక్కువ ఫ్రై చేసిన ఆహారం, మాసాలు తినడం వల్ల సమస్యలు వస్తున్నాయి. కానీ ఒకసారి మీరు మీ ఆహారంలో మంచి డైట్ ను పాటిస్తే కచ్చితంగా ఆస్పత్రి వెళ్లాల్సిన అవసరం రాదు అంటున్నారు నిపుణులు. వంటింట్లో చాలా మంది రవ్వను ఉపయోగిస్తుంటారు. అందులో ముఖ్యంగా బొంబాయి రవ్వ ఉంటుంది. మరి ఈ బొంబాయి రవ్వలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే కచ్చితంగా మీ డైట్ లో భాగం చేసుకుంటారు. మరి ఓసారి తెలుసుకుందామా? బొంబాయి రవ్వలో కాల్షియం, విటమిన్స్, ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మీకు మరింత మేలు చేస్తాయి. అరబొనాక్సినిన్ అనే శక్తివంతమైన ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే బొంబాయి రవ్వాను మీ డైట్ లో భాగం చేసుకోండి.అరబొనాక్సినేట్లు కొలెస్ట్రాల్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. ఇక షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేస్తుంది కాబట్టి బొంబాయి రవ్వ షుగర్ పేషెంట్లకు చాలా మంచిది. ఇందులోని మెగ్నీషియం, టొకొఫెరోల్, ఫెనాన్స్ రక్తపోటును నియంత్రిస్తుంది. దీని వల్ల గుండె సమస్యలు వచ్చే ఆస్కారం తక్కువగా ఉంటుంది. ఇక ఇందులోని ఫైబర్ జీర్ణక్రియ సమస్యలను నయం చేస్తుంది. దీని వల్ల మలబద్దకం సమస్య కూడా దూరం అవుతుంది.

# పచ్చకామెర్లు రాకుండా... నివారించే ఆహారాలు



మానవుని శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో కాలేయం కూడా ఒకటి.. ఇది మన రక్తంలో ఉండేటువంటి వ్యర్ధపదార్ధాలను ఆహారాన్ని సైతం జీర్ణం చేయడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది.కాలేయం సరిగ్గా పని చేయకపోతే పలు రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. అలాంటి వాటిలో కామెర్లు కూడా ఒకటి.. ఇది రక్త ప్రవాహంలో కలిసిపోయి బిల్రు బీన్ కొవ్వులో కరిగిపోతుందట.. అందువల్లే చర్మం, కళ్ళు, చిగుళ్ళు కూడా పసుపు రంగులోకి మారుతాయని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. అయితే కామెర్ల వ్యాధి వచ్చిన వారికి జీర్ణక్రియ మెరుగుపరిచే ఆహార పదార్ధాలను ఇప్పుడు ఒకసారి మనం చూద్దాం. బ్రౌన్ రైస్ ,గోధుమలు వంటి తృణధాన్యాలు తీసుకోవడం వల్ల ఇందులో ఫైబర్ ఫినోలిక్ ఆమ్లం చాలా ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల కాలేయం ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. కాలేయానికి క్యాన్సర్ వంటివి రాకుండా కూడా కాపాడుతుందట.చేపలు, పౌల్ట్రీ వంటి వాటిలో లిన్ ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఇవి కామెర్లు సైతం రాకుండా అడ్డుకుంటాయి. వీటిని కామెర్ల బారిన పడ్డవారు కూడా తినవచ్చు.కామెర్ల వచ్చినవారు వేయించిన ఆహార పదార్ధాలు కొవ్వు ఉన్న ఆహార పదార్ధాలను అసలు ముట్టుకోకూడదు.



## కూతురికి గురువు పాత్రలో బాలీవుడ్ అగ్ర హీరో

అగ్ర హీరో షారుఖ్‌ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ సినీ రంగంలో పడిపడిగా అడుగులు వేస్తున్నది. 'ది ఆర్చీస్' చిత్రం ద్వారా ఓటీటీ వేదికపై అరంగేట్రం చేసిన ఆమె ప్రస్తుతం హిందీలో ఓ భారీ సినిమాలో నటించబోతున్నది. 'కింగ్' పేరుతో దర్శకుడు సుజయ్ ఘోష్ తెరకెక్కించబోతున్న ఈ సినిమాలో షారుఖ్‌ఖాన్ అతిథి పాత్రలో నటించనున్నారని తొలుత వార్తలొచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో షారుఖ్ పూర్తిస్థాయి పాత్రలో నటించనున్నారని, కుమార్తె సుహానాఖాన్‌తో సమాంతరంగా ఆయన పాత్ర సాగుతుందని తెలిసింది. ఈ సినిమాలో వారిద్దరు తండ్రీకూతుళ్లుగా కనిపించబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే అందులో నిజం లేదని.. సుహానాఖాన్‌కు మార్గదర్శనం చేసే శక్తివంతమైన గురువుగా షారుఖ్‌ఖాన్ పాత్ర సాగుతుందని చెబుతున్నారు. 'ఈ సినిమా స్క్రిప్ట్‌లో చాలా మార్పులు చేశాం. సుహానాఖాన్ తొలి థియేట్రికల్ రిలీజ్ కాబట్టి భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. షారుఖ్‌ఖాన్‌తో సమానంగా సుహానాఖాన్ పాత్ర ఉంటుంది' అని చిత్ర బృందం పేర్కొంది. ఆగస్ట్‌లో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది.





## లిమిట్స్ దాటి ప్రవర్తించకు!

సినిమాను తెలిగ్గా జనాల్లోకి తీసుకెళ్లడానికి వినూత్నంగా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఊహించని విధంగా వీధుల్లో కొట్టేసి అల్లరి చేసేయడం, లైవ్ నడుస్తుంటే యాంకర్‌తో గొడవ పెట్టేసుకోవడం.. ఇలా అన్నమాట. ఇది ముందుగా ప్లాన్ చేసుకొని చేస్తున్న నాటకాలని తెలియని జనం ఆ గొడవని రియల్ చేసి చూడటం.. దీంతో సదరు చిత్రానికి ఆటోమేటిగ్గా ప్రచారం లభించడం.. ఇదో కొత్త స్ట్రాటజీ. ఈ పోకడ శృతిమించడంతో.. సామాజిక మాధ్యమం వేదికగా ఇద్దరు వ్యక్తులకు నిజంగానే గొడవ జరిగినా.. అది కూడా పబ్లిసిటీ స్టంటే అంటున్నారు. రీసెంట్‌గా నభా నటేష్‌కి, నటుడు ప్రియదర్శికి ఎక్స్(ట్విట్టర్) వేదికగా మాటల యుద్ధం జరిగింది. ఈ గొడవ ఇప్పుడు ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. వివరాల్లోకెళ్తే.. హీరో ప్రభాస్ వాయిస్‌తో డబ్‌స్మాష్ వీడియోను నభా ఇటీవలే పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌పై స్పందించిన ప్రియదర్శి 'వావ్.. సూపర్ డార్లింగ్.. కిర్రాక్' అంటూ రిప్లై ఇచ్చాడు. దీంతో 'ఐపీసీ సెక్షన్ 354ఏ ప్రకారం పరిచయం లేని ఒక స్త్రీని డార్లింగ్ అని సంబోధించడం లైంగిక వేధింపులతో సమానం' అని రాసి ఉన్న ఒక మెసేజ్‌తో ప్రియదర్శికి రిప్లై ఇచ్చి, 'మిస్టర్.. కామెంట్ చేసే ముందు మాటలు జాగ్రత్త' అని కూడా రాసింది నభా. 'మనకు పరిచయం లేదన్న విషయం నాకు తెలీదు.. మీరైతే డార్లింగ్ అనేయొచ్చు.. మేమంటే సెక్షన్నా?' అంటూ ప్రియదర్శి ఎదురు ప్రశ్నిస్తూ.. లైట్ తీస్కో డార్లింగ్..' అని మరో రిప్లై ఇచ్చాడు. దాంతో నభా కోపం నషాళానికి అంటి.. 'లిమిట్స్ దాటి ప్రవర్తించకు.. తర్వాత చూసుకుందాం' అంటూ సీరియస్‌గా రిప్లై ఇచ్చింది. ప్రస్తుతం ఈ చాటింగ్ వైరల్ అవుతున్నది. నెటిజన్లు ఎవరికి తోచినట్టు వారు స్పందిస్తున్నారు. కొందరైతే.. వీరిద్దరూ కలిసి సినిమా చేయబోతున్నారనీ, సినిమా పేరు 'డార్లింగ్' అనీ, సినిమా ప్రమోషన్ కోసం జనాన్ని పిచ్చోళ్లని చేస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.

## ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో...

'హనుమాన్' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంతో దర్శకుడు ప్రశాంత్‌వర్మ పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపును సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆయన సీక్వెల్ 'జై హనుమాన్' చిత్రంతో బిజీగా ఉన్నారు. తాజా సమాచారం ప్రకారం బాలీవుడ్ అగ్ర హీరో రణవీర్‌సింగ్‌తో ప్రశాంత్‌వర్మ భారీ పాన్‌ఇండియా సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. 'హనుమాన్' సినిమా రణవీర్‌సింగ్‌కు బాగా నచ్చిందని, దాంతో ప్రశాంత్‌వర్మతో సినిమా చేయడానికి ఆయన ఆసక్తిని చూపించారని అంటున్నారు. ఇటీవలే వీరిద్దరి మధ్యలో కథా చర్చలు కూడా పూర్తయ్యాయని, పౌరాణిక నేపథ్యంతో పీరియాడికల్ కథాంశంతో ఈ సినిమా తెరకెక్కనుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడుతుందని చెబుతున్నారు. ఇక 'హనుమాన్'కు సీక్వెల్‌గా రూపొందబోతున్న 'జై హనుమాన్' త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.





## విలువలకు.. సిద్ధాంతాలకు కట్టుబడే సినిమాలు తీస్తా..

'ఈ మధ్యే 'హ్యాపీడేస్' చూశాను. ఇప్పటికీ ఫ్రెష్‌గా అనిపించింది. ఈ సినిమాకు అన్నీ కుదిరాయి. రీరిలీజ్ చేస్తే ప్రజెంట్ యూత్ బాగా ఎంజాయ్ చేస్తారు. టైసన్ పాత్ర చాలా మెటిక్‌గా ఉంటుంది' అన్నారు శేఖర్ కమ్ముల. 17ఏళ్ల క్రితం ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమా 'హ్యాపీడేస్'. 2017లో విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని నమోదు చేసుకోవడమేకాక. అప్పటి యువతరాన్ని ఉర్రూతలూగించింది. శుక్రవారం ఈ సినిమా రీరిలీజ్ కానుండటం. దర్శకుడిగా శేఖర్ కమ్ముల కూడా ఇండస్ట్రీలో 24ఏళ్లు పూర్తి చేసుకోబోతుండటం.. ఈ సందర్భాలను పురస్కరించుకొని ఆయన మీడియాతో ముచ్చటించారు. రెండు దశాబ్దాల పైచిలుకుగా సాగిన తన సినీ ప్రయాణాన్ని చూస్తే గర్వంగా అనిపిస్తుందని. ఏ సినిమా చేసినా చెడు చెప్పకుండా విలువలు. సిద్ధాంతాలకు కట్టుబడి సినిమాలు చేశానని. డబ్బు. పేరుకోసం తాను ఈ రంగంలోకి రాలేదని శేఖర్ కమ్ముల పేర్కొన్నారు. కథ విషయంలో ఆలోచన రావడానికి. కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుందనీ. వేగంగా సినిమాలు తీయడం కంటే గుర్తుండిపోయే సినిమాలు తీయడం తన అభిమతమని శేఖర్ కమ్ముల చెప్పారు. ధనుష్ సినిమా గురించి మాట్లాడుతూ 'అది పెద్ద స్కేల్ సినిమా. పెద్ద ఐడియాతో ఉండే సినిమా. నాగార్జున. ధనుష్ ఈ కథకు యాప్ట్. ఇంతకంటే ఈ సినిమా గురించి ఎక్కువ చెప్పకూడదు' అన్నారు శేఖర్‌కమ్ముల. 'లీడర్' సీక్వెల్ తీయాలనే ఆలోచన ఉందని. ఆ సినిమా చేస్తే మాత్రం తప్పకుండా రానాతోనే చేస్తానని అన్నారు. 'నేటి రాజకీయాలు మరీ దిగజారిపోయాయి. దీనికి చెప్పే సొల్యూషన్ లాజిక్‌గా ఉండాలి. సమస్య చెబితే పరిష్కారం కూడా చెప్పాలి. దానికి టైం పడుతుంది' అని తెలిపారు శేఖర్‌కమ్ముల.

# భారీగా తగ్గిన ఇన్ఫోసిస్ ఉద్యోగులు.. 23 ఏళ్లలో ఇదే మొదటిసారి...!




ప్రముఖ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 25,994 మంది ఉద్యోగులను తొలగించింది. 2001 తరువాత కంపెనీ ఒక సంవత్సర కాలంలో ఇంత ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులను తొలగించడం ఇదే మొదటిసారి. సుమారు 23 సంవత్సరాలలో కంపెనీ ఇంత మంది ఉద్యోగులను ఎప్పుడూ తొలగించలేదని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీలో 3,17,240 మంది పనిచేస్తున్నట్లు సమాచారం. గతంతో పోలిస్తే ఈ సంఖ్య 7 శాతం తగ్గినట్లు తెలుస్తోంది. అయితే జనవరి నుంచి మార్చి వరకు కంపెనీ కేవలం 5,423 మంది కొత్త ఉద్యోగులను చేర్చుకుందని గణాంకాలు చెబుతున్నాయి. ఇది వరుసగా ఐదవ త్రైమాసికంలో కంపెనీ లాభాల తగ్గదల వల్ల జరిగినట్లు తెలుస్తోంది. గత పన్నెండు నెలల ప్రాతిపదికన Q4 అట్రిషన్ రేటు 12.9 శాతం నుంచి 12.6 శాతానికి తగ్గిందని స్పష్టమవుతోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) కూడా గత వారం దాని %ు%4 ఫలితాలను వెల్లడించింది. ఇందులో కూడా ఉద్యోగుల సంఖ్య 13,249 మంది తగ్గినట్లు తెలిసింది. 2004 తరువాత ఇంతమంది తగ్గడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. జనవరి-మార్చి త్రైమాసికం నాటికి కంపెనీ 1,759 మంది ఉద్యోగులను తగ్గించింది. కరోనా మహమ్మారి దేశంలో అధిక సంఖ్యలో ప్రబలిన తరువాత ఐటీ సంస్థలు తీవ్రంగా నష్టపోయాయి. దీంతో ఎంతోమంది ఉద్యోగులు తమ ఉద్యోగులను కోల్పోవాల్సి వచ్చింది. ఉన్నవారిని ఉద్యోగాల నుంచి తొలగించడం మాత్రమే కాకుండా.. కొత్త వారిని చేర్చుకోవడానికి కూడా సంస్థలు వెనుకడుగు వేసాయి. ఇక ఇన్ఫోసిస్ కంపెనీ క్యూ4 ఫలితాల విషయానికి వస్తే.. కంపెనీ 2024 మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో మంచి లాభాలను ఆర్జించినట్లు తెలుస్తోంది. కంపెనీ లాభాలు అంతకు ముందు త్రైమాసికం కంటే 30 శాతం వృద్ధి చెంది రూ. 7969 కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీలో 3,17,240 మంది పనిచేస్తున్నట్లు సమాచారం. గతంతో పోలిస్తే ఈ సంఖ్య 7 శాతం తగ్గినట్లు తెలుస్తోంది. అయితే జనవరి నుంచి మార్చి వరకు కంపెనీ కేవలం 5,423 మంది కొత్త ఉద్యోగులను చేర్చుకుందని గణాంకాలు చెబుతున్నాయి. ఇది వరుసగా ఐదవ త్రైమాసికంలో కంపెనీ లాభాల తగ్గదల వల్ల జరిగినట్లు తెలుస్తోంది. గత పన్నెండు నెలల ప్రాతిపదికన Q4 అట్రిషన్ రేటు 12.9 శాతం నుంచి 12.6 శాతానికి తగ్గిందని స్పష్టమవుతోంది.

# టైమ్స్ జాబితాలో 'సత్య నాదెళ్ల'కు చోటు

ప్రపంచంలోనే 100 మంది ప్రభావశీలుర జాబితా-2024లో మన దేశానికి చెందిన పలువురు ప్రముఖులు చోటు సంపాదించారు. వీరిలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, బాలీవుడ్ నటి ఆలియా భట్, రెజ్లర్ సాక్షి మాలిక్, నటుడు దేవ్ పటేల్ తదితరులు ఉన్నారు. ఈ జాబితాలో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లకు ప్రత్యేక స్థానం ఉంది. టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వినియోగదారులకు మెరుగైన సేవలిందించేందుకు కృషిచేస్తోంది. సత్య సీఈవోగా బాధ్యతలు చేపట్టి ఈ ఏడాది ఫిబ్రవరితో పదేళ్లు ముగిసింది. ఈ కాలంలో చాలా మార్పులు తీసుకొచ్చారు. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ(ఏఐ)పై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి కార్యకలాపాలను పరుగు పెట్టించారు. దీంతో మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ పెరిగింది. గత పదేళ్ల కాలంలో మైక్రోసాఫ్ట్ వాటాదార్ల సంపద దాదాపు 3 ట్రిలియన్ డాలర్లకు చేరింది. సత్య నాదెళ్ల సీఈఓగా బాధ్యతలు చేపట్టిన నాడు 10,000 డాలర్లు పెట్టి మైక్రోసాఫ్ట్ షేర్లు కొనుగోలు చేస్తే, ప్రస్తుతం వాటి విలువ 1,13,000 డాలర్లు అయ్యేది. ఈ సమయంలో 'అజూర్' క్లౌడ్ కంప్యూటింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించారు. ఒక చిన్న అంకుర సంస్థకు మైక్రోసాఫ్ట్‌తో అవసరం ఉండదు, కానీ అటువంటి సంస్థలన్నింటినీ ఓపెన్ ఏఐ ద్వారా అజూర్ ప్లాట్‌ఫామ్ మీదకు తీసుకురాగలిగారు. దీంతో గూగుల్, అమెజాన్‌లతో పోల్చితే మైక్రోసాఫ్ట్ పైచేయి సాధించే అవకాశం ఏర్పడింది. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ మీద లభించే రాయల్టీపై ఆధారపడటాన్ని తగ్గించారు.



# శిశు ఆహార ఉత్పత్తుల్లో చక్కెర 30% తగ్గించాం




భారత్‌లో శిశువుల కోసం తయారు చేస్తున్న ఆహార ఉత్పత్తుల్లో చక్కెర శాతాన్ని గత అయిదేళ్లలో 30 శాతానికి పైగా తగ్గించామని నెస్లే ఇండియా పేర్కొంది.అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే, వర్ధమాన దేశాల్లో తయారు చేస్తున్న ఉత్పత్తుల్లో ఎక్కువ చక్కెరను ఉపయోగిస్తోందని ఈ సంస్థపై ఆరోపణలు రావడంతో, తాజాగా వివరణ ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే..: ఐరోపా దేశాలతో పోలిస్తే భారత్ సహా దక్షిణాసియా దేశాలు, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో నెస్లే విక్రయిస్తున్న బేబీ ప్రోడక్ట్స్‌లో చక్కెర శాతం అధికంగా ఉంటోందని స్విట్జర్లాండ్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ పబ్లిక్ ఐ అండ్ ఇంటర్నేషనల్ బేబీ ఫుడ్ యాక్షన్ నెట్‌వర్క్(ఐబీఎఫ్ఏఎన్) ఆరోపించింది. వేర్వేరు దేశాల్లో నెస్లే విక్రయిస్తున్న 150 వరకు బేబీ ఉత్పత్తులను పరిశీలించినట్లు ఈ సంస్థ పేర్కొంది. ఈ సంస్థ నివేదిక ప్రకారం.. బ్రిటన్, జర్మనీలలో 6 నెలల శిశువుల కోసం అమ్మే సెరిలాక్‌లో ఎటువంటి చక్కెరనూ నెస్లే కలపలేదు. భారత్‌లో మాత్రం 15 సెరిలాక్ ఉత్పత్తుల్లో 2.7 గ్రాముల (ఒక్కో సర్వింగ్‌కు) చక్కెర ఉంది. ప్యాక్‌లపై ఈ కంటెంట్‌ను ప్రకటించారు. సమీక్షించి, చర్యలు తీసుకుంటున్నాం.. నెస్లే ప్రతినిధి: 'నెస్లే ఇండియా గత అయిదేళ్లలో రకాన్ని బట్టి 30% వరకు చక్కెరను తగ్గించాం. ఎప్పటికప్పుడు మా ఉత్పత్తులను సమీక్షిస్తూ, రీఫార్ములేట్ చేస్తూ చక్కెర స్థాయిలను తగ్గిస్తాం. పోషకాలు, నాణ్యత, భద్రత, రుచి విషయంలో ఎటువంటి రాజీ పడకుండా ఈ పనిచేస్తుంటాం' అని నెస్లే ఇండియా ప్రతినిధి వివరించారు.

# మ్యూచువల్ ఫండ్స్ కేవైసీ నిబంధనల్లో మార్పులు!




ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులకు కేవైసీ నిబంధనల్లో మార్పులు తీసుకొచ్చారు. ఈ మార్పులు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. కేవైసీ అప్‌డేట్ చేసుకోని చాలా మంది పెట్టుబడిదారు లావాదేవీలు ఇప్పటికే స్తంభింపజేశారు. కేవైసీ రిజిస్ట్రేషన్ కోసం ఆమోదించబడిన అధికారికంగా చెల్లుబాటు అయ్యే పత్రాలు (ఓవీడీ) తగ్గించడం వల్ల చాలా మంది పెట్టుబడిదారులు చెల్లని కేవైసీ స్థితితో ఉన్నారని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారతదేశంలో పెట్టుబడిదారులు ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్స్‌లు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులకు కేవైసీ నిబంధనల్లో మార్పులు తీసుకొచ్చారు. ఈ మార్పులు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. కేవైసీ అప్‌డేట్ చేసుకోని చాలా మంది పెట్టుబడిదారు లావాదేవీలు ఇప్పటికే స్తంభింపజేశారు. కేవైసీ రిజిస్ట్రేషన్ కోసం ఆమోదించబడిన అధికారికంగా చెల్లుబాటు అయ్యే పత్రాలు (ఓవీడీ) తగ్గించడం వల్ల చాలా మంది పెట్టుబడిదారులు చెల్లని కేవైసీ స్థితితో ఉన్నారని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి వారు సంబంధిత పత్రాలను అందించిన కేవైసీ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులు కేవైసీ అప్‌డేట్ గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఓ సారి తెలుసుకుందాం.

**కేవైసీను అప్‌డేట్ చేయాల్సింది ఎవరు?**

చెల్లని కేవైసీ స్థితి కలిగిన పెట్టుబడిదారులు కాలం చెల్లిన పత్రాల కారణంగా వారి లావాదేవీలు ఆగిపోయినట్లు కనుగొనవచ్చు. ఆమోదయోగ్యమైన పత్రాలను ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడీ వంటి అధికారికంగా చెల్లుబాటు అయ్యే పత్రాలు ద్వారా కేవైసీను అప్‌డేట్ చేసుకోవచ్చు.

**తప్పనిసరి పునః కేవైసీ ప్రక్రియ**

చెల్లని కేవైసీ స్థితి కలిగిన వారు తప్పనిసరిగా ఓవీడీలను మ్యూచువల్ ఫండ్ హౌస్ కేవైసీ రిజిస్ట్రేషన్ ఏజెన్సీ (కేఆర్ఏ) లేదా మ్యూచువల్ ఫండ్ ప్లాట్‌ఫారమ్‌ను సమర్పించడం ద్వారా కొత్త కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా చేయించుకోవాలి.

**కేవైసీ రిజిస్టర్డ్ స్టేటస్**

కేవైసీ రిజిస్టర్డ్ స్టేటస్‌తో ఫిజికల్ ఆధార్ లేదా నాన్-ఆధార్ ఓవీడీల ద్వారా పొందిన పెట్టుబడిదారులు, కేవైసీ చెల్లుబాటు అయ్యే స్థితికి అప్‌గ్రేడ్ చేస్తే తప్ప కొత్త ఫండ్ హౌస్లను యాక్సెస్ చేయడంలో పరిమితులను ఎదుర్కొంటారు.

**చెల్లని కేవైసీ స్థితి పరిణామాలు**

ఓవీడీయేతర పత్రాలను ఉపయోగించి కేవైసీలు నమోదు చేసిన లేదా ధ్రువీకరించని ఈ-మెయిల్/మొబైల్ వివరాలను కలిగి ఉన్న పెట్టుబడిదారులు ఇప్పుడు ఇప్పటికే ఉన్న ఎస్ఐపీలను నిర్వహించడం లేదా తాజా పెట్టుబడులు చేయడంతో సహా లావాదేవీలు చేయలేరు.

# మార్కెట్లోకి వచ్చిన మహీంద్రా 'బొలెరో నియో ప్లస్'.....!



ప్రముఖ కార్ల ఉత్పత్తి కంపెనీ మహీంద్రా నుంచి ఆకట్టుకునే కార్లు వచ్చాయి. ఎస్ యూవీ లను మార్కెట్లోకి తీసుకురావడంలో మహీంద్రాను మించిన కంపెనీ లేదని చెప్పుకుంటున్నారు. ఈ కంపెనీ నుంచి రిలీజ్ అయినా బొలెరో ఎంతో మందిని ఇంప్రెస్ చేసింది. ఇప్పుడు ఇదే బొలెరోను 'బొలెరో నియో ప్లస్' పేరిట ఉత్పత్తి చేసి ఇటీవల లాంచ్ చేశారు. దీనికి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పటికే ఆన్ లైన్ లోకి వచ్చాయి. అయితే ఈ మోడల్ ఎలా ఉందో ఒకసారి చూద్దాం.. మహీంద్రా నుంచి రిలీజ్ అయిన 'బొలెరో నియో ప్లస్' 2.2 లీటర్ ఎంహ్యాక్ డీజిల్ ఇంజిన్ ను కలిగి ఉంది. ఇది 120 హార్స్ పవర్ తో 280 ఎన్ ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. 6 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ ను కలిగి ఉంది. ఈ కారు ఫోర్స్ సిటీ లైన్, ఫోర్స్ గురా? 5 డోర్ వంటి వాటికి ప్రత్యర్థిగా ఉంటుంది. దీనిని ఎంట్రీ లెవెల్ పీ 4 ట్రిమ్ ధర రూ. 11.39 లక్షలుగా నిర్ణయించారు. టాప్ స్పెక్ పీ 10 ధర రూ. 12.49 లక్షలుగా ఉంది. నియో ప్లస్ సబ్ కాంపాక్ట్ బొలెరో ఇది మూడు వరుసల 9 సీటర్ వెర్షన్. కొత్త మహీంద్రా బొలెరో వాహనం బుల్ బార్ మాదిరిగా ఉండే డిజైన్ ఎలిమెంట్ ను కలిగి ఉంది. ఇందుల 16 అంగుళాల అల్లాయ్ వీల్స్, ఉన్నాయి. ఇది సాధారణ బొలెరో కంటే 405 మిల్లీమీటర్లు ఎక్కువ పొడవును కలిగి ఉంది. అయితే వీల్ బేస్ మాత్రం పాతదాని లాగే ఉంటుంది. ఇందులో రియర్ డోర్, రియర్ డోర్ ప్యానెల్ కొత్తగా కనిపిస్తాయి. పెద్ద ర్యాప్ రౌండ్ టెయిల్ వంటివి కూడా ఉన్నాయి. మొత్తంగా కొత్త డిజైన్ ఆకట్టుకుంటుంది. ఇంటీరియర్ డిజైన్ విషానికొస్తే.. ఇందులో 9 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, కొత్త స్టీరింగ్ వీల్, రివైజ్డ్ ఇనుస్ట్రుమెంట్ క్లస్టర్ వంటివి ఉన్నాయి. సేఫ్టీ కోసం ఎలక్ట్రికల్ అడ్జస్టబుల్ వింగ్ మిర్రర్, హైట్ అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, 6 స్పీకర్ సౌండ్ సిస్టమ్ అలరిస్తాయి. ఇక డ్యూయెల్ ఎయిర్ బ్యాగులు, ఏబీఎస్, ఈబీడీ, ఐసోఫిక్స్ మౌంట్స్ వంటి ఫీచర్స్ ప్రయాణికులకు అత్యంత రక్షణ ఇస్తాయి.

# రష్యా సహాయంతో భారత్ రూ.2 లక్షల కోట్లు సంపాదించింది!



రష్యా, భారత్ మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నప్పుడు, రష్యాపై అనేక ఆంక్షలు విధించినప్పుడు రెండు దేశాలు ఒకరికొకరు చాలా సహాయపడ్డాయి. దీని వల్ల భారతదేశం రూ. 2 లక్షల కోట్లకు పైగా ప్రయోజనం పొందింది. చౌక ముడి చమురు కారణంగా రష్యా నుండి భారతదేశం ప్రయోజనం పొందింది. అంటే భారతదేశం ముడి చమురు దిగుమతి బిల్లులో 16 శాతం క్షీణతను చూసింది. గత ఆర్థిక సంవత్సరంలో (2023-24) దేశంలో ముడి చమురు దిగుమతి బిల్లు 16 శాతం తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గుముఖం పట్టడమే ఇందుకు కారణం. అయితే, ఈ కాలంలో విదేశీ సరఫరాదారులపై ఆధారపడటం కొత్త ఎత్తులకు చేరుకుంది. పెట్రోలియం మంత్రిత్వ శాఖలోని పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ డేటా ప్రకారం.. భారతదేశం 2023-24 ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు) 232.5 మిలియన్ టన్నుల ముడి చమురును దిగుమతి చేసుకుంది.

# చికిత్స కోసం లక్ష రూపాయలు..

## విత్‌డ్రా పరిమితి పెంచిన ఈపీఎఫ్‌వో




**న్యూఢిల్లీ :** ఉద్యోగుల భవిష్యనిధి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో) శుభవార్తను అందించింది. వైద్య చికిత్స కోసం వారి ఖాతా నుంచి లక్ష రూపాయల వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించింది. గతంలో రూ. 50 వేలుగా ఉన్న ఈ గరిష్ఠ పరిమితిని రెండింతలు పెంచింది. ఇందుకు సంబంధించి ఈపీఎఫ్‌వో ఫారం 31లోని 68 జే కింద ఆటోమేటిక్‌గా క్లెయిం చేసుకునే అవకాశం కల్పిస్తూ సర్క్యులర్‌ను జారీ చేసింది. టీబీ, క్షయ, పక్షవాతం, క్యాన్సర్, గుండెకు సంబంధించిన రోగాలతో ఇబ్బందులు పడుతున్నవారు ఇందుకు అర్హులు. సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషన్ ఆమోదం పొందిన తర్వాత ఈ నూతన నిబంధనలు బుధవారం నుంచి అమలులోకి వచ్చాయి. చికిత్స కోసం ఈపీఎఫ్‌వో సభ్యుడు ఈపీఎఫ్‌వో ఫారం 68-జే ద్వారా ముందస్తుగా నగదును ఉపసంహరించుకునే అవకాశాన్ని గతంలోనే కల్పించింది. ఇటీవల కాలంలో చికిత్స కోసం లక్షలాది రూపాయలు ఖర్చు అవుతుండటంతో ఈ భారాన్ని తట్టుకోలేక ఎంతోమంది ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఉద్దేశంతో ఈపీఎఫ్‌వో ఈ పరిమితిని రెండింతలు పెంచింది. నెల అంతకంటే ఎక్కువ రోజుల పాటు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుంటున్న వారు ఈ మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చును. గతంలో రూ. 50 వేలుగా ఉన్న ఈ గరిష్ఠ పరిమితిని రెండింతలు పెంచింది. ఇందుకు సంబంధించి ఈపీఎఫ్‌వో ఫారం 31లోని 68 జే కింద ఆటోమేటిక్‌గా క్లెయిం చేసుకునే అవకాశం కల్పిస్తూ సర్క్యులర్‌ను జారీ చేసింది.

# నేను బచ్చా అయితే.. నా చేతిలో చిత్తుగా ఓడిన నిన్ను ఏమనాలి?

## చంద్రబాబుపై ఏపీ సీఎం జగన్ సెటైర్లు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై ఏపీ సీఎం వైఎస్ జగన్ నిప్పులు చెరిగారు. తనను చంద్రబాబు బచ్చా అంటున్నాడని.. తాను బచ్చా అయితే.. తన చేతిలో ఓడిన నిన్ను ఏమనాలని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం పేరుతో జగన్ చేస్తున్న బస్సు యాత్ర 19వ రోజు అనకాపల్లి జిల్లా చింతపాలెం చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబుపై సెటైర్లు వేశారు. జగన్ ఒక బచ్చా అని చంద్రబాబు అంటున్నాడని అన్నారు. చంద్రబాబు మాటలు వింటుంటే కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, కాళింది గుర్తొస్తున్నారని అన్నారు. హనుమంతుడిని బచ్చా అనుకున్న రావణుడు కూడా వీళ్లలో గుర్తొస్తున్నారని చెప్పారు. చరిత్రలో పోయే కాలం వచ్చినప్పుడు విలన్లు అందరికీ కూడా అటువైపు హీరోలందరూ బచ్చాలుగానే కనిపిస్తారని ఎద్దేవా చేశారు. ' అయ్యా చంద్రబాబు నువ్వు బచ్చా అంటున్న నేను ప్రజలకు మంచి చేసి ఎన్నికల్లో ఒంటరిగా ధైర్యంగా ప్రజల ముందుకొస్తున్నా. మరి 14 ఏండ్లు సీఎంగా పనిచేసిన నువ్వు.. పేదలకు మంచి చేసి ఉంటే.. బచ్చాను చూసి భయపడి పొత్తుల కోసం ఎగబడుతున్నావు' అని ప్రశ్నించారు. ఈ 75 ఏండ్ల వయసులో పది మందిని ఎందుకు పోగేసుకోవాల్సి వస్తుందని చంద్రబాబును నిలదీశారు. ఇంటింటికీ మంచి చేసిన మీ బిడ్డ ఒక్కడి చుట్టూ ఎంతమంది బాణాలు పట్టుకుని ఉన్నారనేది ప్రజలందరూ గమనించాలని ప్రజలను జగన్ కోరారు. జరగబోయే కురుక్షేత్రంలో మీ బిడ్డ ఒకవైపు ఉంటే.. మరోవైపు చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ ఉన్నాయన్నారు. వీళ్లందరూ సరిపోరన్నట్లుగా అనేక కుట్రలు, అనేక మోసాలు, అనేక అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. వీళ్లందరూ కలిసి మీ బిడ్డ ఒక్కడి మీద బాణాలు, రాళ్లు, ఆయుధాలు పట్టుకుని చుట్టూ నిలబడి ఉన్నారని తెలిపారు. వీళ్లందరి మధ్య మీకు మంచి చేసిన మీ బిడ్డ ఒక్కడే ఉన్నాడని అన్నారు. మీ జగన్‌కు ఆ దేవుడు, ఈ కోట్లాది మంది పేదలు, ఇంటింటిలో ఉన్న అక్కాచెల్లెళ్లు తోడుగా ఉన్నారని గర్వంగా చెప్పారు. తనను ఎదుర్కోవడానికి నక్కలు



అన్నీ ఏకమవుతున్నాయని జగన్ విమర్శించారు. తను సింగిల్‌గా వచ్చినా కూడా ఎదుర్కొనేందుకు వాళ్లు భయపడుతూనే ఉన్నారని అన్నారు. ' నేను బచ్చా అయితే నా చేతిలో చిత్తు చిత్తుగా ఓడిపోయి.. కేవలం 23 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నువ్వు ఎవరివి' అని చంద్రబాబును ప్రశ్నించారు. నేను బచ్చా అయితే ఐదేండ్ల తర్వాత కూడా నువ్వు ఒక్కడివి రావడానికి ఎందుకు ధైర్యం చాలడం లేదని ప్రశ్నించారు. ఐదేండ్ల తర్వాత కూడా అరడజను మందిని వెనకేసుకుని వస్తున్న నిన్ను ఏమనాలని నిలదీశారు. నేను బచ్చా అయితే ఈ 58 నెలల్లో గ్రామానికి, రైతులకు, పేదలకు, అక్కాచెల్లెళ్లకు, పిల్లలకు, అవ్వాతాతలకు, సామాజికవర్గాలకు నేను చేసిన మంచి, ఇంటింటికి చేసిన అభివృద్ధిని.. నువ్వు 14 ఏండ్లు సీఎంగా ఉన్నా ఎందుకు చేయలేకపోయావని ప్రశ్నించారు. ఈ బచ్చా చేసిన పనిని నువ్వెందుకు చేయలేకపోతున్నావ్? అని నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో మీ జగన్ ఏం చెబుతున్నాడు? చంద్రబాబు ఏం చెబుతున్నాడో గమనించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.


# భట్టి విక్రమార్క నా కాళ్లు మొక్కిండు.. వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : మల్లు రవికి తాను టికెట్ ఇప్పిస్తే.. టెన్ జన్‌పథ్‌లో భట్టి విక్రమార్క తన కాళ్లు మొక్కిండు అని కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. భట్టి విక్రమార్కను రాజకీయాల్లోకి తీసుకొచ్చిందే తాను.. ఇప్పుడు భట్టికి ఆ కృతజ్ఞత లేదన్నారు వీహెచ్. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి బాగా కష్టపడ్డాడు. రాహుల్ గాంధీ ప్రోగ్రామ్ సక్సెస్ చేశాడు. బహిరంగ సభలను సక్సెస్ చేశాడు. అన్ని నియోజకవర్గాల్లో తిరిగాడు. కాబట్టి రేవంత్‌కు సీఎం అయ్యే ఛాన్స్ ఉన్నదని అన్నాను. ఆ మాట అన్నప్పట్నుంచి భట్టి నా మీద పగబట్టిండు. భట్టిని రాజకీయాల్లోకి తెచ్చిందే హనుమంత రావు. మీ అన్న మల్లు అనంత రామ్ చనిపోయినప్పుడు మల్లు రవికి టికెట్ ఇప్పిస్తే టెన్ జన్‌పథ్‌లో భట్టి నా కాళ్లు మొక్కాడు. ఇవాళ నాకు అన్యాయం చేస్తావా..? ఖమ్మం టికెట్ నాకు రాకుండా కుట్ర చేస్తున్నారని వీహెచ్ మండిపడ్డారు. భట్టి విక్రమార్కను తన తమ్ముడిలా భావించానని.. కానీ తన విషయంలో కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీ. హనుమంతరావు ఆరోపించారు. తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చాననే కృతజ్ఞత కూడా లేదని మండిపడ్డారు. అంబర్‌పేటలోని తన నివాసంలో మధ్యాహ్నం 3 గంటల వరకు వీహెచ్ మౌనదీక్ష చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. బీజేపీకి అనుకూలంగా



మాట్లాడినట్లు తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనను ఇబ్బంది పెట్టినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోషల్‌మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. దీనిపై సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు.
రాజకీయాల్లోకి తీసుకొచ్చానన్న కృతజ్ఞత భట్టి విక్రమార్కకు లేదని వీహెచ్ ఆరోపించారు. ఇప్పుడు తనకు ఖమ్మం ఇకెట్ రాకుండా కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఐదేండ్లుగా ఖమ్మం కోసం పనిచేస్తున్నా అని తెలిపారు. తనకు టికెట్ రాకుండా ఉండేందుకు బయటవారిని తీసుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై రేవంత్ రెడ్డి స్పందించాలని కోరారు.

## 'రాజీపడి గెలువలేరు'.. కేరళ సీఎంపై ప్రియాంకాగాంధీ ఫైర్..!



కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమె పతనంతిట్ట లోక్‌సభ నియోజకవర్గంలో పర్యటించారు. కేరళ ముఖ్యమంత్రి 'రాజీ' రాజకీయాలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆమె ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కేరళ సీఎం కేవలం కాంగ్రెస్ పార్టీపైన, నా సోదరుడు రాహుల్‌గాంధీపైన మాత్రమే విమర్శలు చేస్తున్నారని, బీజేపీ ఊసే ఎత్తడం లేదని ప్రియాంక విమర్శించారు. లైఫ్ మిషన్, గోల్డ్ స్మగ్లింగ్ తదితర కుంభకోణాల్లో విజయన్ పాత్ర ఉన్నప్పటికీ కేంద్ర సర్కారు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు.

# 50 రోజుల్లో 135 మంది గురుకుల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్.. విద్యాశాఖ మంత్రి ఎక్కడ..?

హైదరాబాద్ : తెలంగాణలోని పలు గురుకుల విద్యాలయాల్లో పిల్లలు అస్వస్థతకు గురవుతున్న సంగతి తెలిసిందే. ఫుడ్ పాయిజన్ కారణంగా గత 50 రోజుల్లో 135 మంది గురుకుల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. భువనగిరి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రశాంత్ మృతి చెందాడు. అయినప్పటికీ ఈ ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యాశాఖ మంత్రి ఎక్కడ..? అని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు మేల్కొనే ఉన్నారా? అని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు అడుగుతున్నారు.

**గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వివరాలు ఇవే..**

1. భువనగిరి గురుకుల హాస్టల్‌లో కల్తీ ఆహారంతో 40 మంది విద్యారులకు వాంతులు, విరేచనాలు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రశాంత్ అనే విద్యార్థి మృతి.
2. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం గురుకుల హాస్టల్‌లో 40 మంది



విద్యార్థులకు ఫుడ్ పాయిజన్.
3. నిర్మల్ జిల్లా నర్సాపూర్ కేజీబీవీ గురుకుల హాస్టల్‌లో కల్తీ ఆహారంతో 20 మంది విద్యార్థులు అస్వస్థత (ఏప్రిల్ 4, 2024).

# శరత్ రెడ్డి నుంచి బిజెపికి రూ.60 కోట్ల విరాళాలు: ఇడిపై సంజయ్ సింగ్ ఫైర్

న్యూఢిలీ: లిక్కర్ కుంభకోణమని చెబుతున్న కేసులోని నిందితుడి నుంచి బిజెపి రూ. 60 కోట్లు పుచ్చుకుందని, కాని దానిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎటువంటి చర్యలు తీసుకోదని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ శనివారం విమర్శించారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండానే తనతోపాటు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతోసహా పలువురు ఆమ్ నాయకులను ఇడి అరెస్టు చేసిందని విలేకరుల సమావేశంలో సంజయ్ సింగ్ ఆరోపించారు. ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా ఇడి ఆరోపిస్తున్న శరత్ చంద్రరెడ్డి ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపికి రూ. 60 కోట్లు ముట్టచెప్పారని, ఈ విషయంలో ఇడి ఎవరిపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన చెప్పారు. లిక్కర్ కుంభకోణంలో అరెస్టు అయిన తర్వాత శరత్ చంద్రారెడ్డి 2022 నవంబర్ 15న బిజెపికి రూ. 5 కోట్లు విరాళంగా అందచేశారని సంజయ్ సింగ్ తెలిపారు. ఆరునెలలు జైలులో ఉండి 2023 మే 8న ఆయనకు బెయిల్ వచ్చిందని, బెయిల్‌పై విడుదలైన కొద్ది రోజులకే ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపికి రూ. 50 కోట్లు ఆయన అందచేశారని సంజయ్ తెలిపారు. అరెస్టు కావడానికి ముందు శరత్ చంద్రారెడ్డి 2022లో బిజెపికి విడతల వారీగా రూ. 5 కోట్లు విరాళంగా అందచేశారని ఆయన తెలిపారు. మార్చి 21న



ఎన్నికల బాండ్ల విరాలు బహిర్గతమై తరత్ చంద్రారెడ్డి నుంచి బిజెపి విరాళాలు పుచ్చుకుందని వెల్లడైన వెంటనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంపై ఇడి దాడి చేసి ఆయనను అరెస్టు చేసిందని సంజయ్ సింగ్ ఆరోపించారు.

# అవినీతి శాస్త్రంలో బిజెపి నాయకులకు మోడీ పాఠాలు: రాహుల్

న్యూఢిల్లీ: ఎన్నికల బాండ్ల పథకంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం ప్రధాని నరేంద్ర మోడీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రధాని మోడీ దేశంలో అవినీతి పాఠశాల నడుపుతున్నారని, సమస్త అవినీతి శాస్త్రంలోని అన్ని అంకాలపై పాఠాలు బోధిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొత్త ప్రచార ప్రకటన వీడియోను రాహుల్ షేర్ చేశారు. ఎన్నికల బాండ్ల పథకంపై బిజెపిని ఆయన ఎండగట్టారు. దేశంలో అవినీతి పాఠశాలను నరేంద్ర మోడీ నడుపుతున్నారు. విరాళ వ్యాపారంతోసహా అవినీతి శాస్త్రానికి చెందిన అన్ని అంకాలపై ఆయన పాఠాలు బోధిస్తున్నారు అంటూ రాహుల్ ఆరోపించారు. దాడుల ద్వారా ఎలా విరాళాలు సేకరించవచ్చో, విరాళాలు పుచ్చుకున్న తర్వాత ఎలా కాంట్రాక్టులు పంపిణీ చేయవచ్చో ప్రధాని మోడీ పాఠాలు చెబుతున్నారని రాహుల్ ఆరోపించారు. అవినీతి శుభ్రం చేసే వాషింగ్ మిషన్ ఎలా పనిచేస్తుంది? దర్యాప్తు సంస్థలను రికవరీ ఏజెంట్లుగా మార్చి బెయిల్, జైల్ ఆటను ఎలా ఆడవచ్చు అంటూ కాంగ్రెస్ ప్రచార ప్రకటనను ప్రస్తావిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు. అవినీతిపరుల డెన్‌గా మారిపోయిన బిజెపి తన నాయకులకు అవినీతి శాస్త్రంలో క్రాష్ కోర్సులను తప్పనిసరి చేసిందని, ఇందుకు




దేశం మూల్యం చెల్లించాల్సి వస్తోందని రాహుల్ విమర్శించారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అవినీతి పాఠశాలను మూసివేసి అవినీతి కోర్సులను శాశ్వతంగా అంతం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాగా..కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా కాంగ్రెస్ తాజా ప్రచార ప్రకటనను కూడా ఎక్స్‌లో షేర్ చేశారు. హఫ్తా వసూల్ ప్రభుత్వాన్ని ఎంపిక చేసుకోవద్దు..మార్పును కోరుకుంటూ కాంగ్రెస్‌కు ఓటు వేయండి అంటూ ఆయన పిలుపునిచ్చారు.

# అవి డ్రోన్లు కాదు... మాకు ఆటబొమ్మలే: ఇరాన్

న్యూయార్క్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ వేడెక్కాయి. శుక్రవారం తెల్లవారు జామున ఇరాన్ లోని మూడో అతి పెద్ద నగరమైన ఇస్ఫహాన్ లో పేలుళ్లు సంబవించాయి. ఇది ఇజ్రాయెల్ ప్రతీకార దాడేనంటూ అమెరికా చెప్పగా, టెల్ అవీవ్, టెహ్రాన్ మాత్రం దీన్ని ధ్రువీకరించలేదు. తాజా పరిణామాలపై ఇరాన్ విదేశాంగమంత్రి హొస్సేన్ అమీర్ అబ్దుల్లాహియాన్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. దాడులకు ఉపయోగించినవి తమ ఆటబొమ్మల్లాంటివంటూ ఇజ్రాయెల్‌పై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఇదే సమయంలో అవసరమైతే తమ స్పందన తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. అమెరికా లోని న్యూయార్క్ పర్యటనలో ఉన్న హొస్సేన్, అగ్రరాజ్య భద్రతా మండలి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం జరిగింది దాడే కాదు. అవి డ్రోన్లు కాదు, మా పిల్లలు ఆడుకునే బొమ్మల్లాంటివి. మా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ఎలాంటి సాహసం చేయలేదు కాబట్టి, ఇప్పుడు మేం ప్రతిచర్యకు దిగట్లేదు. కానీ ఒకవేళ, ఆ దేశం మాకు నష్టం కలిగించేలా తీవ్ర నిర్ణయాలు తీసుకుంటే మాత్రం, మా ప్రతిస్పందన చాలా వేగంగా, కఠినంగా ఉంటుంది. దానికి వాళ్లు పశ్చాత్తాప పడాల్సి ఉంటుంది " అని నెతన్యాహు సర్కారును హెచ్చరించారు.

**ఇరాన్ మద్దతు స్థావరాలపై శనివారం దాడులు**

ఇదిలా ఉండగా ఇరాన్ మద్దతున్న స్థావరాలపై శనివారం తెల్లవారు



జామున దాడులు జరిగాయి. మొత్తం ఐదు పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో కనీసం ముగ్గురికి గాయాలైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ పేలుళ్లకు కారణమేంటనేది ఇంకా స్పష్టత రాలేదు. తాజా ఘటనతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తలు భగ్గుమన్నాయి. ఈనెల 13న మూడు వందలకు పైగా డ్రోన్లు, క్షిపణులతో భారీ స్థాయిలో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడినప్పటి నుంచి ఇజ్రాయెల్ ప్రతీకారంతో రగిలిపోతున్న సంగతి తెలిసిందే.

# నాభార్య ఆహారంలో టాయిలెట్ క్లీనర్ కలుపుతున్నారు: ఇమ్రాన్ ఖాన్

ఇస్లామాబాద్: జైలులో ఉన్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సంచలన ఆరోపణలు చేశారు. తన భార్య బుష్రా బీబీకి టాయిలెట్ క్లీనర్ కలిపిన ఆహారం ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విషపూరిత ఆహారం తిన్న వెంటనే ఆమె కడుపునొప్పితో బాధపడుతున్నారని, ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. 190 మిలియన్ పౌండ్ల అవినీతి కేసు విచారణలో భాగంగా ఆయన న్యాయమూర్తి ఎదుట ఈ ఆరోపణలు చేశారు. ఆమెకు తగిన వైద్య పరీక్షలు చేయించడం లేదని, తాను ఎవరితోనూ మాట్లాడే పరిస్థితి లేకుండా అదనంగా బ్యారెల్స్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే కస్టడీలో ఉన్నప్పుడు మీడియాతో మాటలు తగ్గించుకోవాలని విచారణ సందర్భంగా ఇమ్రాన్‌కు న్యాయమూర్తి సూచించారు. తన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నందున స్పష్టత ఇవ్వడం కోసం తాను వారితోమాట్లాడుతున్నట్టు మాజీ ప్రధాని తన వాదన వినిపించారు. ఇదిలా ఉంటే కొద్ది రోజుల క్రితం కూడా ఇమ్రాన్



ఇదే తరహా ఆరోపణలు చేశారు. బుష్రా అరెస్టుకు ఆర్మీచీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ కారణమని వ్యాఖ్యలు చేశారు. ఆమెకు శిక్ష విధించిన న్యాయమూర్తే తనతో మాట్లాడినట్టు తెలిపారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com